నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శనివారం | 20 జనవరి 2024 | www.navatelangana.com

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

గత పదేండ్లుగా సంగారెడ్డిలో మీడియా రంగంలో పనిచేస్తున్న తమకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి మొండిచేయి చూపిందని.. కాంగ్రెస్ ప్రభుత్వమైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సంగారెడ్డి జర్నలిస్టులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ.. తమ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు న్యాయం చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా స్థానిక జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న విలేకరులు మంత్రిని కలిశారు. గత కొన్నేండ్ల నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నామని.. తమకు ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఎలాంటి సంక్షేమ ఫలాలు అందలేవని గతంలో కొంతమందికి ఇచ్చి మిగతా వారికి అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన వారికి కూడా ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, మేఘరాజ్ నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, దండు ప్రభు, రవి, బాల్‌రాజ్, డేవిడ్ రాజ్, యాదగిరి, శరత్ బాబు, మహేష్, రాజు, ఫోటో జర్నలిస్ట్, ఆరిఫ్, మురళి పవన్ సాయి కృష్ణ సతీష్ పలువురు వీడియో జర్నలిస్టులు, పాల్గొన్నారు.

మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా రెవెన్యూ డైరీ-2024 ఆవిష్కరణ



నవతెలంగాణ-కంది

సంగారెడ్డి జిల్లా రెవెన్యూ డైరీ- 2024ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ వ్యవస్థ ఏ విధంగా ఉండాలి.. ధరణి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ అధికారులు ఒక నివేదిక సమర్పించడం జరిగింది. నివేదికను చూసి చాల బాగుంది.. పూర్తిగా చదివి కమిటి సభ్యులతో చర్చించి ప్రజలకు మంచి జరిగే నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి మేంచు నగేష్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సెర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాములు, కార్యదర్శి మహిపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మన్నె కిరణ్ కుమార్, గంగాధర్ రావు, కోశాధికారి దశరథ్, ఉపాధ్యక్షులు రాదభాయి, పరమేశం, కార్తీక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పగటిపూట నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రైతులకు పగటిపూట నిరంతరా యంగా విద్యుత్ ఇచ్చి.. ఉల్లి రైతులు నష్టపోకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. యాదవ రెడ్డి ప్రభుత్వాన్ని డివ మాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ శాఖ డీఈ ఈ శ్రీనివాస్‌కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట, మునిపల్లి, ఆందోల్, ఝరాసంఘం, కోహిర్, జహీరాబాద్ మండలాల్లో ప్రస్తుతం రైతులు అధిక సంఖ్యలో ఉల్లినాట్లు వేస్తున్నారన్నారు. అయితే కరెంటు గంటల తరబడి వచ్చి వెళ్తున్నదని.. దాంతో నీటి సాగు ఇబ్బందిగా మారుతున్నద న్నారు. అలాకా కుండా రైతులకు పగటిపూట నిరంతరా యంగా కరెంట్‌ను ఇవ్వాలన్నారు. అలాగే కొండాపూర్ మం డలంలో కోనాపూర్, సదాశివపేట మండలంలో మిల్గిరిపేట గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే పరిశీలించి నిరంతరా యంగా పగటిపూట కరెంటు ఇచ్చి అవసరమైన చోట నూతన ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని కోరారు. లేనియె డల రైతులను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరి ంచారు. అనంతరం డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పరిశీలి ంచి మంజూరీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, శ్రీనివాస్, భూషణం, అశోక్, రత్నయ్య, బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ-న్యాల్‌కల్

విద్యార్థులకు సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్యా అందుతుందని నోడల్ ఆఫీసర్ గురునాథ్ అన్నారు. న్యామతాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి.. విద్యార్థుల హాజరు శాతం రిజిస్టర్‌ను పరిశీ లించారు. విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల హెచ్ఎం నిర్మలా, ఉపాధ్యాయులు పుణ్య, విద్యార్థులు ఉన్నారు.

కబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ప్రభుత్వ స్థలంలో కబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివ సాయి జెట్లింగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 84లో ఐటీసీ పరిశ్రమ వెనుక ఉన్న పార్కు స్థలాన్ని కొంతమంది కబ్జాలకు పాల్పడు తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ఆరోపిం చారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించే బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ.. చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని.. లేని యెడల సంబంధిత అధికారుల పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

ఓటరు నమోదు పై అవగాహన



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరు నమోదు శాతం పెంచడం కోసం స్వీప్ యాక్టివేట్‌లో భాగంగా శుక్రవారం పుర పాలక సంఘం కార్యాలయ ప్రాంగణంలో కమీషనర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో రంగోలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కొలన్ రోజారాణి, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, పురపాలక సిబ్బంది, అంగ న్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, మెప్మా రిసోర్స్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖేడ్ పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏడిఏ నాగేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఖేడ్ పట్టణంలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. పట్టణంలో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలు తొలగించడానికి, అదేవిదంగా 132 కెవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నిమిత్తం సరఫరా నిలిపివేయనున్నట్టు చెప్పారు. వినియోగదారులు గమనించి సహకరించగలరన్నారు.

పరిశ్రమల్లో ఓటరు అవగాహన సదస్సు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామిక వాడకు చెందిన వివిధ పరిశ్రమల్లో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాలను రెవెన్యూ అధికారులు, పరిశ్రమల వర్గాలు బీఎల్‌ఓ బృందాలు శుక్రవారం నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, ఏఈఎస్ రవీందర్, బీఎల్‌ఓ భాగ్యలక్ష్మి, వీర్కో, మైలాన్, ఎరిత్రోఫార్మా లూసెంట్ డ్రగ్స్, అపెక్స్ డ్రగ్స్, న్యూ ల్యాండ్‌తో పాటు పలు పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామిక వాడకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-కొమురవెల్లి

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎం.సురేందర్‌రెడ్డి, చింతల కనకయ్య, కే.శివకుమార్, కే.ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డిలను ప్రధానోపాధ్యాయులు రమేష్, ముఖ్య అతిథులు సర్పంచ్ లతా కిష్టయ్య, చైర్మెన్ మాందాల బాబ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వీడ్కోలు పొందిన ఉపాధ్యాయులు పాఠశాల బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఎంసీలకు ఎన్నికలు



- రాష్ట్రంలో 28,514 స్కూల్స్
- నేడు నోటిఫికేషన్.. ఈ నెల 29న ఎన్నికలు
- 1-8వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఓటు
- రేపటి నుంచే తల్లిదండ్రుల ఓటరు జాబితాల ప్రదర్శన
- 2019 నవంబర్ 30 జరిగిన ఎన్నికలు
- రెండేళ్లుగా ఇంచార్జీలే...లోపించిన పర్యవేక్షణ

పేరెంట్స్, విద్యా వంతుల భాగస్వామ్యంతో ప్రభుత్వం పాఠశాలల్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో స్కూల్ యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి రెండేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించి చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది. 2019 నవంబర్ 30న ఎస్ఎంసీలకు ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత రెండేళ్ల గడువు పూర్తయినా సరే ఎన్నికలు జరపలేదు. రెండేళ్లుగా ఎస్ఎంసీల పదవి కాలం గడువును పెంచుతూ వచ్చారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ యాజమాన్య కమిటీలకు ఎన్నికలు జరిపేందుకు సిద్ధమైంది. ఈ నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు జరిపేందుకు విద్యా శాఖ ఏర్పాట్లు చేస్తుంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కస్తూర్బాగాంధీ స్కూల్స్, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్, సాధారణ ప్రభుత్వ స్కూల్స్‌తో పాటు గురుకులాల్లో కూడా ఎస్ఎంసీలను ఎన్నుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 28514 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటన్నింటికీ ఎన్నికలు జరపాల్సి ఉంది. 2009 విద్యా హక్కు చట్టంలో సూచించినట్లుగా ప్రతినిధులు, తల్లిదండ్రులు, సంరక్షకులతో స్కూల్ యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయాలి. ఎస్ఎంసీ కమిటీల్లో నాలుగింట మూడో వంతు తల్లిదండ్రులుంటారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులతో పాటు మహిళలకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించాలి. ప్రతి రెండేళ్లకోసారి ఎన్నికలు జరపాలి. చేతులెత్తి లేదంటే ఓటింగ్ రూపంలో ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన ఎస్ఎంసీలు ఆ పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలి. పాఠశాల అభివృద్ధి, నిర్వాహణ, విద్యా బోధన, ఉత్తీర్ణతకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి సిఫార్సు చేయాలి. వాటి అమలు కోసం కృషి చేయాలి. ప్రభుత్వాల ద్వారా, స్థానిక అధికారం ద్వారా సమకూరే నిధుల్ని పాఠశాల అభివృద్ధి, అవసరాల కోసం సక్రమంగా మార్గదర్శకాలకు అనుగుణంగా ఖర్చు చేసేలా పర్యవేక్షించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం, అల్పాహార పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తుల వంటి వాటిని కూడా ఎస్ఎంసీలు పర్యవేక్షించి నాణ్యత ఉండేలా చూడాలి. రాజకీయాలకు అతీతంగా ఎస్ఎంసీలు పనిచేయడం ద్వారా ఆ పాఠశాల ఉన్నత ప్రమాణాలతో ముందుకెళ్తుంది.

29న ఎస్ఎంసీలకు ఎన్నికలు..

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 29న స్కూల్ యాజమాన్య కమిటీల ఎన్నిక కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ ఉన్న తాధికారులు శుక్రవారం 33 జిల్లాల్లోని విద్యా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయా జిల్లాల్లో ఉన్న స్కూళ్ల సంఖ్య, తల్లిదండ్రులు, విద్యార్థుల వివరాలపై సమా చారం సిద్ధం చేసుకోవాలని సూచించారు. 20 నుంచి ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రుల పేర్లకు సంబంధించిన జాబి తాల్ని తయారు చేసి నోటీస్ బోర్డులో ప్రదర్శించాలి. ఎన్నిక ల నిర్వహణ కోసం అధికారులుగా మండల విద్యా శాఖ పరిధిలో ఖరారు చేస్తారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 3161 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. సంగారెడ్డి జిల్లాలో 1262 ప్ర భుత్వ పాఠశాలలు, మెదక్ జిల్లాలో 923, సిద్దిపేటలో 976 పాఠశాలలున్నాయి. వీటికి ఎన్నికలు జరగనున్నాయి. ఒకటో తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు మాత్రమే ఓటు హక్కు కల్పిస్తారు. వారితో పాటు కమిటీలో స్థానికంగా విద్యావంతుల నుంచి కూడా ప్రతినిధుల్ని తీసుకుంటారు.

రెండేళ్లుగా పదవి కాలం పొడగింపు..

రాష్ట్రంలో ఎస్ఎంసీలకు 2019 నవంబర్ 30 ఎన్నికలు నిర్వహించారు. అప్పట్లో ఎన్నికైన కమిటీల పదవి కాలం రెండేళ్ల పూర్తయ్యాక 2021 నవంబర్ 30లోపు అప్పటి ప్రభుత్వం ఎన్నికలు జరపలేదు. ఎస్ఎంసీల పదవి కాలాన్ని పొడగించింది. 2023 నవంబర్ 30 వరకు పొడగించిన కాలం కూడా ముగియడంతో అప్పట్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలున్నాయని చెప్పి 2023 డిసెంబర్ 30 వరకు పదవి కాలాన్ని పొడగించారు. ప్రస్తుత గడువు కూడా తీరడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు జరిపేందుక సిద్ధమైంది.

లోపించిన ఎస్ఎంసీల పర్యవేక్షణ..

రాష్ట్రంలో ఎస్ఎంసీల పదవి కాలం ముగియడంతో పలుమార్లు పొడగిస్తూ వచ్చారు. అయినా సరే పాఠశాల పర్యవేక్షణను పట్టించుకోలేదు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో మన ఊరు-మన బడి పేరిట కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రంలో 26065 ప్రభుత్వ స్కూల్స్‌ను కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించారు. 12 రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తొలి దశలో 9 వేల స్కూల్స్‌ను ఎంపిక చేసి నిధులు కేటాయించారు. ఆ పనులు పూర్తి చేయడంలో జాప్యం జరగడంతో రెండో విడత స్కూల్స్‌ను నిధులివ్వడం ఆలస్యమైంది. పనుల్లో నాణ్యత లోపించిందనే ఆరోపణలొచ్చాయి. రూ.30 లక్షల లోపు నిధులతో ఎస్ఎంసీలే పనులు చేశాయి. మధ్యాహ్న భోజన పథకం, అల్పాహార పథకం అమల్లోనూ నాణ్యతా లోపాలున్నాయి. స్కూల్స్ నిర్వహణ, అభివృద్ధికి సంబంధించిన నిధుల్ని సక్రమంగా ఖర్చు చేయడంలోనూ అవినీతి జరిగిందనే చర్చ నడిచింది.

29 వరకు ఎన్నికలు: వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా అధికారి, సంగారెడ్డి స్కూల్ యాజమాన్య కమిటీలకు ఈ నెల 29 వరకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఎస్ఎంసీల ఎన్నికల నిర్వహణ గురించి విద్యా శాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలొచ్చాయి. ఆ మేరకు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం.

ప్రభుత్వ భూములు, నీటి వనరులను పరిరక్షించాలి

- అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి బెల్ట్ షాపులు మూసేయించాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ భూములు, నీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో శుక్రవారం జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో పలుచోట్ల ప్రభుత్వ భూములు, నీటి వనరులు కబ్జాలకు గురవుతున్నాయని, వాటిని ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. అదే విధంగా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసుకుని, జిల్లాలో భూ కబ్జాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అనుమతి లేని లేఅవుట్స్, నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లీగల్ మైనింగ్ జరగకుండా గట్టి నిఘా పెట్టాలని, అక్రమ మైనింగ్ కార్యకలాపాలన్నింటిని నివారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇల్లీగల్ మైనింగ్ పై తీవ్ర చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఇల్లీగల్ మైన్స్ ని ఎన్నింటిని మూసివేశారు, ఎన్ని కేసులు బుక్ చేశారు? ఎన్ని వాహనాలను సీజ్ చేశారు, తదితర వివరాలనివేదికను 15 రోజుల్లోగా అందించాలని మైనింగ్ ఏడికి సూచించారు. జిల్లాలో ఎక్కడ బెల్ట్ షాపులు ఉండరాదని, బెల్ట్ షాపులన్నింటిని మూసివేఇంచాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన వసతులకు సంబంధించి నివేదిక ఇచ్చినట్లయితే దృష్టి సారించి పరిష్కరిస్తామని మంత్రి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ప్రతిపాదనలు పెట్టాలని డీపీఓకు సూచించారు. విద్యాశాఖ, ఇంటర్మీడియట్ శాఖ ఇలా అధికారులతో సమీక్షిస్తూ పాఠశాలలు, కాలేజీల్లో వసతులు, సిబ్బంది, భవనాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ, ఉద్యాన, చెక్కర, పౌరసరఫరాలు, సహకార శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక, ఫిషరీస్, ఎస్సీ కార్పొరేషన్, మైనార్టీ శాఖలపై సమీక్షించారు. రైతులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలుగాకుండా ఆయా శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. వాణి కాలేజీ బ్లాక్ ఒకటి త్వరగా స్వాధీనం చేయాలని సంబంధిత ఏజెన్సీని కోరినా పూర్తిచేసి ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా, మంత్రి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను పనుల పురోగతిపై ఆరా తీయగా, చివరి దశలో ఉన్నదనీ త్వరలో ఇస్తామని ఆర్అండ్‌బి అధికారులు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని, విద్యా, వైద్యం ఆరోగ్యానికి ప్రాధాన్య నిస్తున్నదన్నారు. అధికారులు అందరూ పేద ప్రజల సంక్షేమానికి, జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఆర్ఓ, ఆర్డీవోలు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులపై దృష్టి సారించాలి : మంత్రి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను సేకరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్‌తో కలిసి సీఎస్ఆర్ నిధుల సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లా అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు వినియోగించేలా చూడాలన్నారు. సీఎస్ఆర్ నిధులను విద్యా, వైద్య సదుపాయాల కోసం ఖర్చు చేస్తామన్నారు. ముఖ్యంగా హాస్టల్స్, ఆసుపత్రులు, అదనపు తరగతి గదులు, విద్యాసంస్థలు ఆస్పత్రులలో కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కోసం వినియోగించేలా చూడాలన్నారు. జిల్లాలోని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు సీఎస్ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులు, ఇప్పటివరకు ఇచ్చినవి, ఇంకా ఇవ్వాల్సిన బకాయిలపై దృష్టి సారించాలన్నారు. ఆయా నిధులతో గుర్తించిన పనులను చేయాలని లేదా జిల్లా యంత్రాంగం చేసేలా సహకరించేలా పరిశ్రమల యాజమాన్యాలకు సూచించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా పరిశ్రమ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చేలా క్లస్టర్ ఇన్చార్జ్ అధికారులు చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ జీఎం, ఎక్సైజ్, కార్మిక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శాఖల అధికారులు, సిపిఓ పాల్గొన్నారు.

యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, మెదక్

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా 18 - 19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మెదక్ కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా అంశాలపై దిశానిర్దేశం చేశారు. వీ.సీ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్‌లు సమావేశమై సూచనలు చేశారు. ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా 18 ఏళ్ళు పూర్తి చేసుకున్న యువతీ, యువకులందరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిర్ణీత 6, 7, 8 దరఖాస్తు ఫారాలతో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు ముసాయిదా జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు చేపట్టాల్సి ఉన్నట్లయితే, వాటిని సరిచేసుకునేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డిలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ, ఆర్డీఓలు, మెదక్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ లు శ్రీనివాస్, అంబదాస్ రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల సూపరింటెండెంట్ హర్దీప్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అందోల్‌లో యువకుడి కిడ్నాప్

- స్కూటీపై ఇంటినుంచి బయటికొచ్చిన పదినిమిషాల్లోనే ఘటన
- రోడ్డుపై పడిఉన్న చెప్పులు, స్కూటీని చూసి యువకుడి కుటుంబీకులకు సమాచారం ఇచ్చిన స్థానికులు



నవతెలంగాణ-జోగిపేట

స్కూటీపై ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ యువకుడు కిడ్నాప్‌కు గురయ్యాడు. ఈ ఘటన మున్సిపాల్టీ పరిధిలోని అందోల్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అందోల్‌లోని డబుల్‌బెడ్ రూం ఇండ్లలో నివాసముంటున్న పాపన్నపేట మల్లేశం (27) అనే యువ కుడు జోగిపేటలోని కాలేజీ రోడ్డులో లాండ్రీ షాపు నడుపు కుంటున్నాడు. శుక్రవారం ఉదయం 5.30 గంటల ప్రాంత ంలో మల్లేశం తన స్కూటీపై బియ్యం బస్తాను వేసుకుని ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. ఈ క్రమంలో ఇంటినుంచి బయల్దేరిన పది నిమిషాల వ్యవధిలోనే తన ఇంటికి సుమారు 100 మీటర్ల వ్యవధిలో స్కూటీ, బియ్యం, మల్లేశం చెప్పులు పడి ఉండడాన్ని స్థానికులు గమనించి.. మల్లేశం భార్యకు సమాచారం ఇచ్చారు. అతడి భార్య ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దాంతో కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది. ఎస్సై అరుణ్‌కుమార్ గౌడ్ సిబ్బందితో కలిసి వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మల్లేశం ఫోన్ లోకేషన్ తెల్సుకునేందుకు ప్రయత్నించగా.. పుల్కల్ మండలం ముదిమాణిక్యం రూటు వరకు చూపెట్టడంతో సిబ్బందితో కలిసి అక్కడి వరకు వెళ్లి పరిశీలించారు. ఆ ప్రాంతంలో కూడా పలు చోట్ల గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

కనిపించకుండా పోయిన మల్లేశం కేసుకు సంబంధించి సంగారెడ్డి డీఎస్పీ రమేశ్‌కుమార్ విచారణ చేపడుతున్నారు. ముదిమాణిక్యం గ్రామానికి కూడా వెళ్లి వివరాలు సేకరించారు. జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో మల్లేశం కుటుంబ సభ్యులను పిలిచి వివరాలను తెలుసుకున్నారు.

బీజేపీ ప్రభుత్వ మత రాజకీయాలను తిప్పికొట్టాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ
- ఫిబ్రవరి 16న అఖిల భారత సమ్మె- గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపు





నవతెలంగాణ-సంగారెడ్డి, మెదక్

కేంద్ర బీజేపీ ప్రభుత్వ మత రాజకీయాలను తిప్పికొట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై.. శుక్రవారం కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో మల్లికార్జున్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు, అలాగే కార్పొరేట్, మతోన్మాద, నయా ఉదారవాద విధానాల వలన ప్రజలు, కార్మిక వర్గం, రైతాంగం నుంచి వచ్చే తీవ్ర వ్యతిరకత వస్తున్నదన్నారు. ఈ వ్యతిరేకతను గుర్తించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు కోసం మత రాజకీయాలకు బీజేపీ తెరలేపుతున్నదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ప్రతీ పేదోడి అకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తామని, పెరిగిన ధరలను తగ్గిస్తామని పదేండ్ల క్రితం హామీలిచ్చి.. నేటికీ అమలు చేయలేదన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర ఇవ్వకుండా నల్ల చట్టాలను తీసుకువస్తే.. ఏడాది పాటు పోరాటం చేసి మోడీ మెడలు వంచిన చరిత్ర రైతాంగానిదని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మికులను ఆదుకోవడానికి వామ పక్షాల సహకారంతో యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తే.. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ నిర్వర్యం చేస్తున్నదన్నారు. ఈ చట్టాన్ని కూలీలకు దూరం చేస్తోందని.. కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ వస్తున్నదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను పక్కదారి పట్టించే విధంగా ప్రజల్ని మతం మత్తులో ముంచుతున్నదన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ మల్లోసారి అధికారంలోకి రావడానికి బీజేపీ తీవ్ర ప్రయత్నం చేస్తున్నదన్నారు. బీజేపీ చేస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టడంలో భాగంగా దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం, ప్రజలందరినీ చైతన్యం చేయడం కోసం దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాల(రైతు సంఘాల ఐక్యవేదిక), సంయుక్త కిసాన్ మోర్చా, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత కిసాన్ సభలు సంయుక్తంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలో జరిగే పారిశ్రామిక, గ్రామీణ బంద్ విజయవంతానికి సీఐటీయూ అన్ని రంగాల, యూనియన్ల కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలు పునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అధ్యక్షులు బి.మల్లేష్, కార్యదర్శి సాయిలు, రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజయ్య, యాదవ్‌రెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నర్సింలు, జిల్లా నాయకులు యాదగిరి, పాండురంగారెడ్డి, ప్రసన్న రావు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్, నరసింహ రెడ్డి, లక్ష్మి, అనురాధ, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, చంద్రయ్య, విట్టల్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కార్మిక కర్షక మైత్రి జిల్లా సదస్సును సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక మతతత్వ, వ్యతిరేక విధానాలను జిల్లాలో వేలాది కుటుంబాలకు చేరేలా ప్రచారం చేయాలన్నారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీలు, ఆటో ర్యాలీలు నిర్వహించనున్నారని, ఈనెల 30 నుంచి ఫిబ్ర వరి 5 వరకు సదస్సులు, సమావేశాలు, జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి ప్రజలు, కార్మికులను, రైత ులను సమీకరించి దేశ వ్యాప్త సమ్మె, బంద్ గురించి వివరిం చాలన్నారు. ఈనెల 28 నుంచి సమ్మె నోటీసులు యాజ మాన్యాలకు అందించాలన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న తీరును ఎండ గట్టారు. సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 18న తలె ఎట్టిన దేశవ్యాప్త సమ్మె - గ్రామీణ బంద్‌ను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి సర్దార్, వివిధ రైతు, కార్మిక సంఘాల నాయకులు లచ్చగౌడ్, మొయినుద్దీన్, నాగమణి, ఐలయ్య, దుర్గమ్మ అంజమ్మ, యాదమ్మ, మల్లేశం, సంతోష్, సత్యం పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్వాడీలో తప్పనిసరిగా చేర్పించాలి



నవతెలంగాణ-రాయికోడ్

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిన్నారులను సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని మొదటి అంగన్వాడీ సెంటర్‌లో కే. సక్కుబాయి అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా శుక్రవారం మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులతో మొక్కలను నాటి.. ఆ మొక్కలకు ఆ చిన్నారుల పేర్లను పెట్టడం జరుగుతున్నదన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల వద్ద తప్పకుండా మొక్కలు నాటాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవిందరావు, సిబ్బంది సత్తయ్య యాదవులు తదితరులు పాల్గొన్నారు.....

వ్యవసాయ అధికారుల సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం డైరీని, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు నూతన పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. నరసింహా రావు వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి. వైద్యనాథ్, శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ బీజే సురేష్ బాబు, కే. రామకృష్ణారెడ్డి, ప్రసాద్, వ్యవసాయ అధికారులు ప్రేమలత, అంజలి, గణేష్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని సంజీవ్‌రావుపేట్, నర్సాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు తమ్మలి నర్సింలు, అలాగే జిన్న నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం వారి పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి నివాళులర్పించారు. వారితోపాటు సంజీరావుపేట్ సర్పంచ్ విఠల్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి, ఎంపీటీసీ భూపాల్, నర్సాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రామ కృష్ణ , నాయకులు హన్మంతు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మార్డి సర్పంచ్ చెక్‌పవర్‌ను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మార్డి సర్పంచ్ వీజి లక్ష్మీనారాయణ ముదిరాజ్ చెక్ పవర్‌ను పునరుద్ధరిస్తూ జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పంచాయతీ నిధులను దుర్వినియోగపరచారంటూ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి ఆగస్టు 2023లో సర్పంచ్ చెక్ పవర్‌ను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దుర్వినియోగమైన నిధులను ప్రభుత్వానికి సర్పంచ్ తిరిగి చెల్లించడంతో.. ఆయన చెక్ పవర్‌ను పునరుద్ధరిస్తూ డిపిఓ సురేష్ మోహన్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు నేటి నుంచి అమలవుతాయని సంబంధిత అధికారులు సహకరించాలని డీపీఓ కోరారు.

జోగిపేటలో రైల్వే బుకింగ్ కౌంటర్ పునఃప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట సబ్ పోస్ట్ ఆఫీస్‌లో రైల్వే బుకింగ్ కౌంటర్ రెండేండ్ల తర్వాత మళ్లీ అందుబాటులోకి వచ్చిందని పటాన్చెరు, మెదక్, జోగిపేట రైల్వే సాధన సమితి అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మెన్ గంగా జోగినాథ్ తెలిపారు. శుక్రవారం అయిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జోగిపేటలో రైల్వే బుకింగ్ కౌంటర్లు ప్రారంభిస్తున్నందుకు సంగారెడ్డి పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ ఎల్.వి. మురళీధర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఏడుగురికి జరిమానా

నవతెలంగాణ-సంగారెడ్డి

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఏడుగురికి న్యాయస్థానం జరిమానా విధించింది. ఇందుకు సంబంధించి సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ సమీపంలో సీఐ శ్రీధర్ రెడ్డి, సిబ్బందితో కలిసి వాహన తనకి చేపట్టగా ఏడుగురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని శుక్రవారం గౌరవ న్యాయస్థానం ముందు హాజరు పరచగా.. విచారణ జరిపి ఒక్కొక్క వ్యక్తికి రూ.10,000 జరిమానా కోర్టు విధించింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరూ కూడా మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు.

భేల్‌లో పద్మశాలి స్వర్ణోత్సవ సమ్మేళనం

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భేల్ పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రేపు(ఆదివారం) పద్మశాలి స్వర్ణోత్సవ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు భూస రమేష్, ప్రధాన కార్యదర్శి వీణ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవస్థాపక సభ్యులకు, పద్మశాలి ప్రముఖులకు, విశిష్ట నాయకులకు సన్మాన కార్యక్రమాలు, మహిళలకు చిన్నారులకు ఆటలు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్టు తెలిపారు. కాబట్టి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పద్మశాలి కుల బాంధవులు అందరూ కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భేల్ పెద్దమ్మ తల్లి దేవాలయం ఎదురుగా భేల్ అధికార యూనియన్ ఆఫీస్ ప్రాంగణంలో ఈ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

ప్రమాదవశాత్తు డీసీఎం బోల్తా.. వ్యక్తి మృతి



నవతెలంగాణ-హత్నూర

ప్రమాదవశాత్తు డీసీఎం బోల్తా పడడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన హత్నూర పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగారం గ్రామ శివారులో జరిగింది. ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. హత్నూర ఐసీడీసీ ఫుడ్ సర్క్యులర్‌కు సంబంధించిన డీసీఎం మధిర గ్రామాల్లో ఫుడ్ సరఫరా చేస్తూ నాగారం నుంచి చింతలచెరువు గ్రామం వెళ్తున్నది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు డీసీఎం బోల్తా పడడంతో.. అందులో హమాలీగా పనిచేస్తున్న ఎర్రోళ్ల శివ(37) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.



ప్రధాన మంత్రి వికసిత్ సంకల్ప్ యాత్ర

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట క్లాక్ టవర్ వద్ద ప్రధానమంత్రి వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ శ్రావణి, మంజీర బ్యాంక్ నుంచి గిరి బాబు, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, మెప్మా టీఎంసీ బిక్షపతి గౌడ్, మేప్మ ఆర్పీలు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ వెంకటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభాత్, జిల్లా నాయకులు సుమన్, నాయకులు నర్సింలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి

- విద్యార్థులు చనిపోకుండా చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎస్డీ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్షేమ గురుకులాల్లో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, విద్యార్థులు చనిపోకుండా పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. రంజోల్ గురుకుల కాలేజీలో చనిపోయిన విద్యార్థిని బేగరి స్వప్న కుటుంబ సభ్యులతో కలిసి సమతా సైనిక్ దళ్ (ఎస్ఎస్డి), కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో జహీరాబాద్ మండలం తూంకుంట గ్రామానికి చెందిన బేగరి స్వప్న అనే విద్యార్థిని రంజోల్ గురుకుల కాలేజీలో చదువుతూ కాలేజీలోనే ఆత్మహత్య చేసుకున్నదన్నారు. రంజోల్ గ్రామానికి చెందిన ప్రియదర్శిని అనే విద్యార్థిని ఆందోల్ గురుకుల కాలేజీలో చదువుతూ అనారోగ్యంతో చనిపోయిందన్నారు. సిర్గాపూర్ గిరిజన గురుకులంలో ఓ విద్యార్థిని భవనం నుంచి పడి చనిపోయిందన్నారు. రోజు రోజుకు సంక్షేమ విద్యార్థులకు రక్షణ లేకుండా పోతున్నదన్నారు. విద్యార్థుల మృతిని అరికట్టే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థుల ఒక్కొక్క కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇందిరమ్మ గృహాలు, మూడు ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్డి జిల్లా అధ్యక్షులు కర్ణం రవి మాట్లాడుతూ.. పేద విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలం గిరి ప్రదక్షిణకు..
ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈనెల 25న పౌర్ణమిని పురస్కరించుకొని టీఎస్ ఆర్టీసీ అరుణాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు నడుపుతోందని రంగారెడ్డి ప్రాంతీయ మేనేజర్ శ్రీధర్ లో తెలిపారు. బీహెచ్‌ఈఎల్ డిపో, ఎంజీబీఎస్ నుంచి ఈనెల 23 సాయంత్రం 8 గంటలకి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగ ఈనెల 24 సాయంత్రం అరుణాచలం చేరుకుంటుందన్నారు. దర్శనం అనంతరం ఈనెల 25న అరుణాచలం నుంచి బయలుదేరి 26 ఉదయం హైదరాబాద్ తిరిగి వస్తుందన్నారు. అరుణాచలం గిరి ప్రదర్శనకు వెళ్లే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టికెట్ బుకింగ్ కొరకు ఏటిబి ఏజెంట్‌లను కానీ www.tsrtconline.inలో కానీ బుక్ చేసుకోవాలన్నారు. టికెట్ ధర ఒక్కొక్కరికి బిహెచ్ఇఎల్ నుండి రూ.3800, ఎంజిబిఎస్ నుంచి రూ.3600 టికెట్‌ధర ఉంటున్నదన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు.

ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి బృందానికి సన్మానం



నవతెలంగాణ-సంగారెడ్డి

సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ.. పలు ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతున్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి బృందానికి జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా కున గంగమ్మా ఫౌండేషన్ తరుపున యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. కూన వేణు గోపాలకృష్ణ మెమోంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి సంస్థ స్థాపించి.. అనేక సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర వారి బృందం చేస్తున్న సేవలు హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. ఫోరమ్ బృందం చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు ఆదరాభిమానాలు, సన్మానాలు రావడం మరింత బాధ్యత పెంచుతున్నదన్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి కార్యక్రమాలను ఆదరిస్తున్న ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలిపారు. ఫోరమ్ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కూమార్‌లు మాట్లాడుతూ.. ఫోరమ్ తరపున మరిన్ని కార్యక్రమాలు చేసి సంగారెడ్డి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.సన్మానం పొందిన వారిలో ఫోరమ్ బృందం శ్రీధర్ మహేంద్ర, సజ్జాద్ ఖాన్, అమిదిపురం మహేష్ కుమార్, గడ్డం శ్రీకాంత్, సాయి, వరాలు మెమెంటోలు పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, ఈశ్వరా చారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో పంచాయతీ నిధుల గోల్‌మాల్



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని అన్నారం పంచాయతీ సాయిపూజ కన్స్‌ట్రక్షన్‌లో అభివృద్ధి పనుల పేరుతో పంచాయతీ నిధులను దుర్వినియోగానికి పాల్పడ్డారని గ్రామ సర్పంచ్ మేడిపల్లి మురళి, వార్డు సభ్యులు సస్పెన్షన్‌కు గురైన మాజీ పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సర్పంచ్ మురళి ఫిర్యాదు మేరకు డీఎల్పిఓ సతీష్ రెడ్డి శుక్రవారం గ్రామపంచాయతీకి వచ్చి తనిఖీలు నిర్వహించారు. వాటికి సంబంధించిన దస్తావేజులను వెంటనే జిల్లా కార్యాలయానికి తీసుకొని రావాలని ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి సంగీతకు డీఎల్పిఓ ఆదేశాలు జారీ చేశారు. అయితే పంచాయతీ నుంచి ఎలాంటి దస్తావేజులు తీసుకువెళ్లకుండా.. సంబంధిత అధికారులే పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి దర్యాప్తు నిర్వహించాలని పాలకవర్గం సభ్యులు ఆందోళన చేపట్టారు. పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన వారి నుంచి తిరిగి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వెంకట్ సాంఖ్య వెంచర్ నిర్మాణాలను తొలగించాలని పాలకవర్గం సభ్యులు డీఎల్పిఓ దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలో సంబంధిత పత్రాలను తనిఖీలు చేసి తగు చర్యలు తీసుకుంటామని డీఎల్పీఓ తెలిపారు. అనంతరం 261 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూముల్లో పంచాయితీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న ఇండ్లను వెంటనే జేసీబీల సాయంతో.. మండల ఎంపీఓ దయాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూఅధికారుల సహకారంతో నిర్మాణాలను కూల్చివేశారు.

అన్నా అంటే.. నేనున్నానంటూ

సమాజసేవలో ఆదర్శంగా నిలుస్తున్న కౌన్సిలర్ చిట్టిబాబు

జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్‌కు ఎంపికై.. పోటీల్లో పాల్గొనడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థినులకు ఆర్థిక సాయం





నవతెలంగాణ-జోగిపేట

'అన్నా అంటే.. నేనున్నానంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ.. వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ అందోల్-జోగిపేట మున్సిపాల్టీలో 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అందరి మన్ననలు పొందు తున్నాడు. ఈ నేపథ్యంలోనే అందోల్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థినులు ఈనెల 20, 21 తేదీల్లో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అయితే పోటీల్లో పాల్గొనేందుకు వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని పాఠశాల సిబ్బంది 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల సత్యానారాయణ (చిట్టిబాబు) దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన.. తనవంతు ఆర్థిక సాయంగా రూ.10 వేలు నగదును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చక్కగా చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ.. అడిగిన వెంటనే విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన కౌన్సిలర్ చిట్టిబాబు రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదిగి సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ కోచ్ పోచయ్య, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వచ్చేనెల 8-10వరకు గీతంలో మూడ్రోజుల ఫెస్ట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రతియేటా నిర్వహించే మూడ్రోజుల సాంకేతిక, సాంస్కృతిక, యాజమాన్య (టెక్నో, కల్చరల్, మేనేజ్ మెంట్ ఫెస్ట్) ఫెస్ట్ వచ్చేనెల 8 నుంచి 10వ తేదీ వరకు అలరించనున్నది. ఈ విషయాన్ని శుక్రవారం ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ సి.త్రినాథరావు వెల్లడించారు. ఈ ఫెస్ట్ ప్రచారంలో భాగంగా, నవీకరించిన లోగోను ఇటీవల ఆవిష్కరించారు. ప్రమాణ లోగో ఆవిష్కరణ సందర్భంగా గీతం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు (శాస్త్రీయ, జానపద, సామూహిక నృత్యాలను) ప్రదర్శించారు. ట్రయాడ్ బ్యాండ్ ప్రదర్శన ఈ ఉత్సవానికే తలమానికంగా నిలిచి, ఆహూతులందరినీ అలరించిందన్నారు. లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో దాదాపు 1500 మంది గీతం విద్యార్థులు చురుకుగా పాల్గొని, ప్రమాణ-2024 ఉత్సవ నిర్వహణ కోసం తమ ఉత్సుకతను ప్రదర్శించినట్టు డాక్టర్ త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్ లెఫ్ట్ బృందం పర్యవేక్షించి, సమన్వయం చేసిందన్నారు.గీతం, హైదరాబాద్ సాంకేతిక, సాంస్కృతిక, మేనేజ్ మెంట్ వేడుకల కోసం వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులను ఒకచోట చేర్చి, ఆకర్షణీయమైన, మరపురాని ప్రమాణ 2024ని ఘనంగా నిర్వహించడానికి సన్నద్ధం చేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఏర్పాటు చేసి పది వసంతాలు పూర్తి అయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు తుమ్మల పృథ్వీరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి రాష్ట్ర వీరేశ లింగాయత్ లింగ బలిజ సంఘం దశాబ్ది ఉత్సవాలు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఈ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేయనున్నదన్నారు. అలాగే జిల్లాల నూతన కార్యవర్గల ప్రమాణ స్వీకారం, ఆంగ్ల నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణను ఉంటుందన్నారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా నుండి అధిక సంఖ్యలో వీరశైవ లింగాయత్ లింగ బలిజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ బాణాల శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల మల్లికార్జున్ పటేల్, ఉపాధ్యక్షులు రాజేశ్వర స్వామి, చరణ్ ప్రసాద్, పట్నం శెట్టి మల్లేశం, యువత విభాగం సతీష్, మహిళా అధ్యక్షురాలు సంగీత, ఉపాధ్యక్షురాలు వీరమని, మహిళా జనరల్ సెక్రెటరీ వినీత సంగిశెట్టి గౌలీశ్వర్ అమర్నాథ్ ప్రభు లింగం అశోక్ యాదన్న చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిట్కాలు పాటిస్తే మామిడిలో అధిక ఉత్పత్తి



నవతెలంగాణ-జహీరాబాద్

మామిడి తోటలను సాగు చేస్తున్న వారు కొన్ని చిటాకలు పాటిస్తే అధిక ఉత్పత్తి సాధ్యమవుతుందని ఏరువాక శాస్త్రవేత్త సరిత అన్నారు. మామిడి పూతకాత దశలో ఉన్నందున ముందస్తుగా రైతులు చేపట్టాల్సిన వివిధ యాజమాన్య పద్ధతులపై జహీరాబాద్ మండలంలోని రంజల్ గ్రామంలో గల రైతు వేదికలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత, ఉద్యాన అధికారి శైలజ రైతులకు శుక్రవారం శిక్షణ కల్పించారు. ప్రస్తుతం మామిడి పూత దశలో ఉన్నందున రైతులు అధికారుల సూచనలు, సలహాలు మేరకు మెలకువలు పాటించాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా చేపట్టే వివిధ రాయితీ పథకాల గురించి ఉద్యానశాఖ అధికారి శైలజ రైతులకు అవగాహన కల్పించారు. ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి మాట్లాడుతూ.. రంజోల్ రైతు వేదికలో చాలా మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. రైతులకు కూడా పాల్గొని నూతన విషయాలను తెల్సుకుంటు న్నారన్నారు. తద్వారా అధిక ఉత్పత్తిని పొంది.. మిగతా రైతులకు ఆదర్శంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్‌కుమార్, రైతులు అప్జల్మియా, బాబు ,ప్రతాపరెడ్డి ,కృష్ణ, జగన్, రాములు, ఉద్యాన కళాశాల నుంచి రావే కార్యక్రమంలో భాగంగా వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని పటాన్‌చెరు నయబ్ తహసీల్దార్ సంతోష్ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు తమ పేరును నమోదు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. నూత నంగా తమ ఓటును నమోదు చేసుకోవాలని, ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం ఓటర్లను చైతన్య పరుస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ అమరేందర్‌రెడ్డి, ఐసీ ప్రిన్సిపాల్ యోగి బాబు, స్వీప్ నోడల్ అధికారి నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కంది

టీపీటీఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని మండలంలోని చేర్యాల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కరానికి టీపీటీఎఫ్ నిరంతరం పోరాడుతున్నదన్నారు. ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 11, 12 తేదీల్లో రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను ఖమ్మంలో నిర్వ హించబోతున్నట్టు చెప్పారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు చర్చించి.. వాటి పరిష్కార మార్గాలపై విషయ పరిజ్ఞానం కలిగిన గొప్ప వక్తలతో ఉపన్యాసాలు ఉం టాయన్నారు. కాబట్టి ఉపాధ్యాయులు, విద్యారంగంపై అభిమానం కలవారు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ కంది మండలాధ్యక్షులు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర్, ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య,జగన్ మోహన్ రెడ్డి, సంజీవ్, రాము,నర్సింలు, శోభ, మహేష్, నాగేంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాతశిశు మరణాలను తగ్గించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ - మెదక్

మాతృ, శిశు మరణాల రేటును తగ్గించాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మాతృ, శిశు మరణాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరుగుటకు గల కారణాల పై విశ్లేషించారు. సర్దన, చేగుంట, శివంపేట్ లలో ఉన్న కేసుల పై రివ్యు చేశారు. మాతృ శిశు మరణాలకు గల కారణాలను, నివారణా చర్యలను సూచించారు. ఈ సందర్భంగా కల్లెక్టర్ మాట్లాడుతూ.. హైరిస్క్ ఉన్న కేసులను ప్రతి రోజు పరీక్షలకోసం జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న ప్రత్యేక స్త్రీ వైద్య నిపుణుల దగ్గరికి ఆశా కార్యకర్తలు తీసుకెళ్ళాలన్నారు. వైద్య అధికారులు కేసులను జిల్లా హాస్పిటల్ కు రెఫెర్ చేసినపుడు డాక్టర్ కి ఫోన్ లేదా మెసేజ్ రూపంలో పేషంట్ వివరాలు తెలియజేయాలన్నారు. అన్ని హైరిస్క్ కేసులు డెలివరీ అయ్యే వరకు సిబ్బంది సమన్వయము తో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఓ చందూ నాయక్, విజయ నిర్మల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 20 జనవరి 2024 | www.navatelangana.com
3

పది, ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

పదవ తరగతి, ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా అధ్యాపకులు, తల్లితండ్రులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం మెదక్ మండల పరిధిలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులతో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రులు ఇంటి వద్ద తీసుకోవాల్సిన చర్యలు, విద్యార్థుల ప్రిపరేషన్ గురించి సూచనలు చేశారు. ఈ సందర్భగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ రెండు నెలల కాలం విద్యార్థులు బాగా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలియజేశారు. విద్యార్థులను టీవీ, మాధ్యమాలకు, ఫోన్లకు దూరంగా ఉంచాలని, పిల్లలు సరిగ్గా చదువుకున్నారా లేదా అని పరిశీలించాలని, నిరంతరం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలతో మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ప్రిపరేషన్, ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గ్రాండ్ టెస్ట్‌లను సద్వినియోగపరుచుకోవాలని, విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని, చదువు తప్ప వేరే ఇతర పనులు విద్యార్థులకు చెప్పకుండా ఉండాలని తెలియజేశారు. అనంతరం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్, డిఐఈఓ సత్యనారాయణ తో కలిసి సందర్శించారు. కళాశాలలో అధ్యాపకులతో సిలబస్, విద్యార్థుల హాజరు, ఏ బి సి డి గ్రూపుగా విభజించిన విద్యార్థుల యొక్క స్థాయిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్ట పడి చదివి, అధ్యాపకులకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నీలకంఠం, మాచవరం సర్పంచ్ సంధ్యారాణి, ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద 'నవ తెలంగాణ' క్యాలెండర్‌ను తహసీల్దార్ సురేశ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ నవ తెలంగాణ పత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తుందన్నారు. అనునిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 'నవ తెలంగాణ' రిపోర్టర్ బండారి చంద్రయ్య, మహమ్మద్ అస్గర్, స్వామి, బాలరాజ్, శ్రీకాంత్, సర్వేయర్ ప్రశాంత్, కళ్యాణి, జూనియర్ అసిస్టెంట్ శివ, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్, రికార్డు అసిస్టెంట్ రమణ, జయమ్మ, నాగమణి, రాజలింగం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో మెదక్ జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఉపాధ్యక్షుడు గౌతమ్ శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం ప్రత్యేక కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన వికలాంగుల జీవితాలు దుర్భర పరిస్థితుల్లోనే ఉన్నాయన్నారు. కనీసం ఇప్పుడున్న ప్రభుత్వమైనా వికలాంగుల గురించి ఆలోచించి, వారిని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, జి.ముత్యాలు, కురుమచంద్రం, లోకేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళిక పై అధికారులతో సమీక్ష



నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండల పట్టణ కేంద్రం గ్రామపంచాయతీలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి నాగభూషణం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా వివిధ స్థాయి అధికారులతో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15 ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేయుటకు చేగుంట గ్రామం లోని వివిధ స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెడుతున్న గత ఆర్థిక సంవత్సరం చేసిన ఖర్చులను మరియు వచ్చే ఆర్థిక సంవత్సరం ఖర్చు ఎలా పెడతారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి అధికారులు శ్రీనివాస్, మాచర్ల, చల్లా లక్ష్మణ్, రేణుక, పద్మ, సుగుణ, స్వర్ణ లత, శ్రీవాణి, జ్యోతి శేఖవ్వ విజయ, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి



నవతెలంగాణ-నిజాంపేట

గణతంత్ర దినోత్సవం (జనవరి 26 న) జెండా ఎగురవేసే చోట అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య కోరారు. మన దేశ పరిపాలన ఏ విధంగా పరిపాలించుకోవాలో క్లుప్తంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం మాత్రమే పెట్టాలన్నారు. జనవరి 26 భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు కాబట్టి ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో అయన చిత్రపటాన్ని పెట్టి జెండా ఎగురవేయాన్నారు. ఏ కార్యాలయాల వద్ద అయినా సరే అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేని ఎడల కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు .

మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వండి


బీఆర్ఎస్ నేత బీరయ్య యాదవ్



నవతెలంగాణ-సంగారెడ్డి

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బీరయ్య యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ 2001 సంవత్సరం నుంచి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానన్నారు. పార్టీ విస్తరణ కోసం ఎక్కడికి పంపినా వెళ్లి పని చేశానని, ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు ఇన్చార్జిగా, ఆదిలాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేశానన్నారు. పార్టీ కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటించి ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేశానన్నారు. ఉద్యమంలో పోలీస్ లాఠీ దెబ్బలను తిన్నానని, ప్రతినిత్యం పోలీస్ నిర్బంధాలను ఎదుర్కొన్నానని తెలిపారు. జైలుకు సైతం వెళ్లానన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంతో పని చేశానని, తనకు ఇప్పటివరకు పార్టీ ఎలాంటి పదవులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికీ పార్టీ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తున్నానన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ లోకసభ టికెట్‌ను ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. పార్టీ టికెట్ ప్రకటించి ఆశీర్వదిస్తే తప్పక విజయం సాధిస్తానన్నారు. పార్టీ కార్యకర్తలను రక్షించుకుం టానన్నారు. జిల్లాలో తెలంగాణ ఉద్యమ కారునిగా, బీసీ నేతగా, సెక్యులర్ నేతగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉందన్నారు. అన్ని వర్గాల మద్దతు ఉందని, పార్టీ సహకరించి, ఆశీర్వదించి తనకు టికెట్ ఇచ్చినట్లయితే తప్పక విజయం సాధిస్తానన్నారు. పార్లమెంట్ లో సమస్యల మీద తెలంగాణ గొంతునై వినిపిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమల జనాభా సంఖ్య దాదాపు 50 లక్షల వరకు ఉందని, ఆ వర్గాల ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు తెలంగాణ నుంచి ఒక్కరు కూడా తమ కుల ప్రతినిధి పార్లమెంటుకు వెళ్లలేదన్నారు.

మల్లన్నను దర్శించుకున్న సిద్దిపేట సీపీ అనురాధ



నవ తెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నను సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ ఏసీపి సతీష్, ఆలయ ఈవో బాలాజీ, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ



నవతెలంగాణ-వెల్దుర్తి

గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడానికి గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో వెంకటలక్ష్మి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, పశు సంవర్తక శాఖ, ఐకెపి, మిషన్ భగీరథ, రోడ్ల భవనాల శాఖ, విద్యుత్ శాఖ, అధికారులతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయా శాఖల వారు 2024-25 సంవత్సరంలో ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో గల ఆయా గ్రామ పంచాయతీలో చేపట్టే పనులు, మంజూరు చేసే నిధులు తదితర వివరాలను వెంటనే ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. శనివారం నుంచి సోమవారంలోగా వివరాలు అందజేయాలని సూచించారు. ఈ నెల 27 వరకు ఆన్లైన్లో నమోదు చేయవలసి ఉందని తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విఘ్నేశ్వర్ ఏపీవో రాజు తదితరులు ఉన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు



నవతెలంగాణ-నర్సాపూర్

నవోదయ ప్రవేశ పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జెఎన్‌వీఎస్ టి ఇన్చార్జి ఏ సురేందర్ అన్నారు. శనివారం జరగనున్న నవోదయ ప్రవేశ పరీక్షల కోసం శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలురు పాఠశాలలో ఏర్పాటుచేసిన సెంటర్‌ను, విష్ణు పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సెంటర్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో నవోదయ పాఠశాలలో ఆరవ తరగతిలో చేరేందుకు నిర్వహిస్తున్న ఈ అర్హత పరీక్షల కోసం నర్సాపూర్‌లో రెండు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో 168 మంది విద్యార్థులు విష్ణు పబ్లిక్ స్కూల్లో ఏర్పాటుచేసిన సెంటర్‌లో 206 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాస్తారన్నారు. నర్సాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌కు చీఫ్ సూపరింటెండెంట్‌గా ఎం సామ్య నాయక్‌ను అబ్జర్వర్‌గా కృష్ణమూర్తిని, విష్ణు పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన సెంటర్‌కు చీఫ్ సూపర్డెంట్‌గా తారా సింగ్‌ను అబ్జర్వర్‌గా హైమావతిని నియమించడం జరిగిందన్నారు. ఈ పరీక్ష సమయం 11.30 గంటల నుంచి 1.30 గంటల వరకు ఉంటుందన్నారు.

నకిలీ జర్నలిస్టులను నమ్మొద్దు

- వనదుర్గ మెదక్ ప్రెస్ క్లబ్ పేరిట తిరుగుతున్న కేటుగాళ్లు
- ఉద్యోగులు, వ్యాపారులపై వేధింపులు
- అధికారులు, ప్రజాప్రతినిధులు వర్కింగ్ జర్నలిస్టులకు సహకరించాలి
- మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్



నవతెలంగాణ-మెదక్

జర్నలిస్టుల ముసుగులో తిరుగుతున్న కేటుగాళ్లను నమ్మొద్దని మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటుచేసిన మెదక్ ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ మెదక్ పరిసర ప్రాంతంలో గత కొంతకాలంగా జర్నలిస్టులమని చెప్పుకుంటూ కొందరు వ్యక్తులు అధికారులు, ప్రజాప్రతినిధులను, చిరు వ్యాపారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులమని చెప్పుకుంటూ కల్లు దుకాణాలు, బెల్టు షాపులల్లో వ్యాపారులను భయపెట్టి తప్పతాగడంతో పాటు మహిళ అధికారులు, అంగన్వాడీ టీచర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. పాత్రికేయ వృత్తికి కలంకం తీసుకొచ్చే విధంగా వ్యవహరిస్తున్న పలు అంశాలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇటీవల ఆ నకిలీ జర్నలిస్టులు వనదుర్గ మెదక్ ప్రెస్ క్లబ్ పేరిట కలెక్టర్ సహా జిల్లా స్థాయి అధికారులను కలిసి ఫోటోలు దిగి, వాటి ఆధారంగా అక్రమాలకు పాల్పడే ఆస్కారం ఉందని తెలిపారు. ఫేక్ జర్నలిస్టుల విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏళ్ల తరబడిగా పాత్రికేయ వృత్తిని నమ్ముకొని బతుకుతున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు సహకరించాలని కోరారు. విలేకరులమని చెప్పి ఎవరినైనా ఇబ్బంది పెడితే తమ దృష్టికి తీసుకురావాలని, ఫెక్ జర్నలిస్టుల పట్ల మెదక్ ప్రెస్ క్లబ్ కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మెదక్ పట్టణంలో ఏళ్ల తరబడిగా నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించుకుని ఓటింగ్ పద్దతిలో ప్రెస్‌క్లబ్‌ను ఏర్పరచుకోవడం జరిగిందన్నారు. అర్హత లేని, సభ్యత్వం లేని, అక్రిడేషన్ లేని కొందరు వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మెదక్‌లో ఒక్కటే ప్రెస్ క్లబ్ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మెదక్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రియాజ్, సీనియర్ జర్నలిస్టులు పంతులు నాగరాజు, బొందుగుల నాగరాజు, ప్రెస్ క్లబ్ సలహాదారులు చంద్రశేఖర్ పంతులు, సురేందర్ రెడ్డి, మువ్వ నవీన్, గోపాల్ గౌడ్, వికాస్, రహమత్‌తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

సర్పంచుల ఉసురు కేసీఆర్‌కు తగులుతుంది

- బీజేపీని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర గొల్ల మురళీధర్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

సర్పంచుల ఉసురు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తగులుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర గొల్ల మురళీధర్ యాదవ్ అన్నారు. నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టారని విమర్శించారు. దీంతో పనులు చేపట్టేందుకు సర్పంచులు తెచ్చిన అప్పులు కట్టలేక సతమతపడుతున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు ఆ పార్టీకి చెందిన సర్పంచులే సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ అధికారం కోల్పోయామన్నా అభద్రత భావంతో బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు జాతీయ పార్టీలు ఒక్కటవుతున్నాయని మాట్లాడడం సరికాదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేష్ గౌడ్, బిజెపి కౌన్సిలర్లు గోడ రాజేందర్ ,బుచ్చేష్ యాదవ్, ఎరుకల యాదగిరి, లతా రమేష్ యాదవ్, సంఘసాని సురేష్ నాయకులు చంద్రయ్య, ఆంజనేయులు, బాల్రాజ్, రామ్‌రెడ్డి, నాగేష్, శ్రీనివాస్ గుప్తా, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- హవేలి ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్



నవ తెలంగాణ-హవేలి ఘనపూర్ :

ఆన్లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హవేలీ ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటిపిలను ఎవరికి చెప్పవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సమియోద్దిన్, సిబ్బంది కుమార్ బేతయ్య సమీ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు

నూతన ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్

- తహసీల్దార్ తులసిరాం





నవతెలంగాణ-వెల్దుర్తి : ఓటర్ నమోదుకు ఈ నెల 20, 21వ తేదిల్లో స్పెషల్ డ్రైడ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తులసీరామ్ తెలిపారు. బూతు లెవల్ అధికారులతో తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ తులసిరాం ఓటర్ జాబితాపై బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో బూతు అధికారులు ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాల్లో అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు లేని వారు 18 ఏళ్లు నిండిన వారు ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎయిడ్స్‌పై అవగాహనకు కళాజాత ప్రదర్శన



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం మార్కెట్ రోడ్డు ప్రక్కన ఎయిడ్స్‌పై కళాబృందం అవగాహన కళాజాత ప్రదర్శన నిర్వహించారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిపిఎం డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ డానియల్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కళజాత ప్రదర్శన కనకదుర్గ కళా సమితి బుజంగం పొన్నాల బృందం వారిచే రెండు గంటల పాటు హెచ్ఐవి ఎయిడ్స్‌పైన ప్రజలను చైతన్యపరిచి అవగాహన కల్పించారు. ప్రజలు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. సుఖ వ్యాధులు ఉన్నవాళ్లు సురక్ష కేంద్రానికి వెళ్లాలని, హెచ్ఐవి గర్భిణీ స్త్రీలు పి పి టి సి టి సెంటర్‌కి వెళ్ళాలని సూచించారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని హెచ్ఐవి ఎయిడ్స్ వచ్చిన వారి పట్ల వివక్ష చూపకూడదన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ ఏ విధంగా సోకుతుందో కళా ప్రదర్శనలో ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు భుజంగం మురళి, ఓంకారం, కృష్ణవిధిమౌళి, లక్ష్మీశాంతి, మెదక్ స్కోప్ స్వచ్ఛంద సంస్థ పిడి ఉప్పలయ్య, డి ఆర్ పి నగేష్, సూపర్ వైజర్ అమరేందర్ సి ఎల్ డబ్ల్యు రేవతి, ఓ ఆర్ డబ్ల్యు రజిత, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బాస మల్లవ్వ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ చింతల స్వామి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ భర్త



నవతెలంగాణ-ములుగు

మండలంలోని నర్సంపల్లి గ్రామ మాజీ ఎంపీపీ గంగాల అనిత భర్త గంగాల సుధాకర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో నాయకుల కు కార్యకర్తలకు విలువ ఇవ్వడం లేదని మనస్తాపం చెంది కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చి పార్టీలో చేరానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట్రాంరెడ్డి వర్గల్ నరేందర్ రెడ్డి, నాయకులు సింగం రాజు యాదవ్, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, అలీ నగర్ ఉపసర్పంచ్ కొమురయ్య యాదవ్, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, వంటిమామిడి భద్రయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగిపై దాడిని ఖండిస్తున్నాం



నవతెలంగాణ-గజ్వేల్

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపై విద్యుత్ కన్జ్యూమర్ చేసిన దాడిని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ కమిటీ గుంటుపల్లి సుధాకర్ తీవ్రంగా ఖండిచారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఇలాంటి దాడులను అరికట్టాల్సిందిగా యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట డివిజన్ కమిటీగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పరశురాములు, డివిజన్ కోశాధికారి యాదగిరి, నాయకులు రవికుమార్, భూపతి రాజు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యాదగిరి గౌడ్ బండ్ల శ్రీనివాస్ కిషన్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన గజ్వేల్ యువనేత రాజు



నవతెలంగాణ-గజ్వేల్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 19 వ వార్డు కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు కలిసి న్యూఇయర్ విషెస్ చెప్పారు. పార్టీ బలోపేతానికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో పార్టీ నేతలు, యువత కృషి చేయాలని కేటీఆర్ సూచించారని రాజు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం పార్టీ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని కేటీఆర్ చెప్పారని తెలిపారు.

మష్రూమ్ పెంపకంతో అధిక లాభాలు



నవతెలంగాణ-ములుగు

మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఇంటర్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సరిస్క సేవ సంస్థ కలిసి అగ్రికల్చర్ సస్టైనబుల్టీ ప్రాజెక్ట్ ద్వారా నర్సాపూర్ గ్రామ రైతులకు మష్రూమ్ పెంపకంపై బ్యాచ్‌కి 30 మంది చొప్పున 5 బ్యాచ్లు అనగా 150 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ట్రెనింగ్ తీసుకున్న రైతులు కలిసి వారి స్వయం ఉపాధి కోసం మష్రూమ్ పెంపకం చేయడం జరుగుతుందన్నారు. మామూలు వ్యవసాయం చేస్తూ మరోపక్క మష్రూమ్ పండిస్తూ అధిక లాభాలు పొందుతున్నామని నర్సాపూర్ గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. మష్రూమ్ పెంపకంలో శిక్షణ ఇచ్చి వాళ్లకి వ్యాపారబాట చూపించినందుకు సరిస్కా సేవా సంస్థ, ఇంటర్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌పై వీగిపోయిన అవిశ్వాసం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డిలపై అవిశ్వాస పరీక్ష పెట్టాలని పలువురు సభ్యులు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు మొత్తం 9 మంది కౌన్సిలర్లు గత నెల రోజుల క్రితం సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)కు వినతిపత్రం అందించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారి, సిద్దిపేట ఆర్డిఓ రమేష్ బాబు చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి 9 మంది కౌన్సిలర్లకుగాను ఏడుగురు మాత్రమే హాజరై ఇద్దరు కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో కోరం లేనందున అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ఆర్డిఓ రమేష్ బాబు విలేకరులకు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

గోవర్ధన్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్ బేగంబజార్ డివిజన్‌లో విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్‌పై జరిగిన దాడిని యూఈఈయూ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రారెడ్డి, అశోక్‌లు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గతంలో కొండాపూర్ డివిజన్ అల్లపూర్ సెక్షన్ కూడా దాడులు జరిగాయని, అక్కడ కేసులు పెట్టడం జరిగిందన్నారు. గోవర్ధన్‌పై దాడి చేసిన వారిపై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని కోరారు. యాజమాన్యం, ప్రభుత్వం దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. అప్పుడే ఉద్యోగులు స్వేచ్ఛగా పనిచేయగలుగుతారన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిద్ధంగా ఉందన్నారు.

డబ్బులు దండుకొని సమావేశానికి డుమ్మా కొట్టిన కౌన్సిలర్లు



నవతెలంగాణ-చేర్యాల

మండల మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని మూడో వార్డు కౌన్సిలర్ మంగోలు చంటి, 12వ వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్‌లు అవిశ్వాస తీర్మానానికి తెరలేపి డబ్బులు దండుకొని అటు అధికారులను ఇటు తమను ఇబ్బందులకు గురి చేశారని కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్‌లు ఆరోపించారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డబ్బుల కోసం కక్కుర్తి పడి తోటి కౌన్సిలర్లను మోసం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వారి స్వలాభాల కోసం మిగతా కౌన్సిలర్ల ఇంటి చుట్టూ తిరిగి వీడియోలు, సంతకాలు సేకరించి అవిశ్వాసం ఏర్పాటు చేయాలని ప్రలోభాలకు గురిచేసి సమావేశానికి డుమ్మా కొట్టారన్నారు. ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జుబేదా ఖాతున్, ఉడుముల ఇన్నమ్మ, సందుల సురేష్, తుమ్మలపల్లి లీల, ముస్త్యాల తార పాల్గొన్నారు.

పంచాయతీకి సీఎం చిత్రపటం అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని దామరకుంట గ్రామ పంచాయతీలో పెట్టడానికి సీఎం చిత్రపటాన్ని శుక్రవారం సర్పంచ్ మాధరి గాయత్రి బాల్ నర్సయ్య పంచాయతీ కార్యదర్శి శైలేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్, మండల సేవాదళ్ అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, నాయకులు శంకర్ యాదవ్, రమేష్, శ్యామ్, బాబు, పరమేష్, ఆనంద్, చంద్రం తదితరులున్నారు.

29న కుడవెల్లి వాగులోకి నీరు విడుదల

• జిల్లా మంత్రి కొండా సురేఖ హామీ



నవతెలంగాణ-తొగుట : ఈ నెల 29న కుడవెల్లి వాగులోకి ఈ నెల 29వ తేదిన నీరు విడుదల చేస్తామని ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలి పారు. శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి నియోజకవర్గంలోని రైతులకు యాసంగి పంటల సాగు చేసేందుకు కుడవెళ్లి వాగులోకి నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రైతుల పంటల సాగు కోసం ఈ నెల 29 వ తేదీన కుడవెళ్లి వాగులోకి నీరు విడుదల చేస్తామని ప్రకటించారు. నీటి విడుదల చేస్తామని ప్రకటించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సిద్దిపేట నియోజకవర్గ ఇంఛార్జి పూజల హరికృష్ణలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన జిల్లా విద్యార్థులు

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రదర్శన చేసి సదరన్ ఇండియాకు ఎంపిక కావాలని సూచించారు. సహకారం అందించిన గైడ్ టీచర్స్, ప్రధానోపాధ్యాయులను అభినందించారు. ఎ.స్నేహ, పి.అఖిలేష్, రితీష్, ఫియా తబస్సుమ్, లింగని చరణ్, బి.సుష్మ, జి.భావన, కీర్తన, మల్లికార్జున్ చారి, జి.హర్షిత్ రెడ్డిలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

ఎలక్షన్ పనుల ప్రక్రియను పూర్తి చేయాలి





నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికలలో దుబ్బాక నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్షన్ పనుల ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోనీ సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంటు ఎలక్షన్ సంబంధించి మెదక్ పార్లమెంట్ పరిధిలోని దుబ్బాక నియోజకవర్గ సెక్టార్, పోలిస్ అధికారులతో దుబ్బాక ఆర్వో, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా దుబ్బాక నియోజకవర్గ అసెంబ్లీ ఎలక్షన్ ప్రక్రియను అందరూ అధికారులు విజయవంతం చేసినందుకు అభినందించారు. అదే ఉత్సాహంతో మెదక్ పార్లమెంట్ ఎలక్షన్లలో దుబ్బాక నియోజకవర్గ సంబంధించి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం సెక్టార్ అధికారులు మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి పోలింగ్ స్టేషన్‌లలో ఎలక్ట్రిసిటీ, ర్యాంపు, టాయిలెట్ ఫెసిలిటీ, చుట్టూ కాంపౌండ్ వాల్, గేటు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఇది వరకు చేశాం కదా అని పనుల్లో నిర్లక్ష్యం వహించరాదన్నారు. పోలింగ్ స్టేషన్ వారిగా రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. ఎలక్షన్ స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మాత్రమే లచ్చపేట తెలంగాణ మోడల్ స్కూల్లో ఉంటుందన్నారు. ఎలాంటి సమస్య ఎదురైన పై అధికారులతో సంప్రదించాలన్నారు. 1 జనవరి 2024 వరకు 18సంవత్సరాలు వయసు పై నిండిన వారు ఓటరు కార్డు నమోదు చెసుకూనేందుకు డిగ్రీ కళాశాలలో సపరేటు క్యాంప్‌లు పెటాలన్నారు. దుబ్బాక నియోజకవర్గం ఓటింగ్ శాతం పెంచే విధంగా ప్రజలను ప్రేరేపించాలన్నారు. అందరూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎసిపి చంద్రశేఖర్, పోలీస్ అధికారులు, సెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల బడ్జెట్ వాస్తవికానికి అనుకూలంగా ఉండాలి

• జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్





నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

మున్సిపాలిటీల బడ్జెట్ ను వాస్తవికానికి అనుగునంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగ్రవాల్‌తో కలిసి జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపాలిటీల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలోని మున్సిపాలి టీల బడ్జెట్లను మరోసారి పరిపూర్ణంగా పరిశీలించి మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లను సంప్రదించి 2023-2024 ఆర్థిక సంవత్సరానికి వాస్తవికానికి అనుకూలంగా ఫిబ్రవరి మూడో వారంలో బడ్జెట్లను తయారు చేయాలన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధి తో పాటు పారిశుద్ధ్యం, పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ గ్రీన్ బడ్జెట్ కూడా తయారు చేయాలన్నారు. మున్సిపాలిటీలలో ఆస్తి పన్నులను పూర్తిగా వసూలు చేయాలని, విద్యుత్ బిల్లులను చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, మున్సిపల్ కమిషనర్లు, చేర్యాల మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం తరగతులు తీసుకోవాలి

• డీఈఓ శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

పదవ తరగతి విద్యార్థులకు ఉదయం పూట ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రణాళిక ప్రకారం తీసుకోవాలని డిఈఓ శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం బుస్సాపూర్, ఇర్కోడు ఉన్నత పాఠశాల, బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలలను ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం పూట అవుతున్న ప్రత్యేక శిక్షణ తరగతులను పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సందేహాలు వచ్చిన నివృత్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో సిద్దిపేట రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండే విధంగా అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

పార్లమెంట్ స్థాయి సమావేశాలకు గజ్వేల్ నేతలు



నవతెలంగాణ -గజ్వేల్

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో మెదక్ పార్లమెంటు స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని మెదక్ స్థానం నుంచి గెలిపించుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారని స్థానిక కౌన్సిల్ సభ్యులు లక్ష్మీ కిషన్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, గుంటుకు శిరీష రాజు, గంగిశెట్టి చందనా రవీందర్ తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపుకు అందరూ కష్టపడి పని చేయాలని సూచించారని తెలిపారు.

కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-నంగునూరు

కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు పొన్నమల్ల హరికృష్ణ డిమాండ్ చేశారు. మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన నంగునూరు ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామస్వామి ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. జరిగిన ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రజలందరికీ అంతరాలు లేని నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందాలంటే కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల జీవిత భద్రతకు పెనుముప్పుగా మారిన కంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, స్కావెంజర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి భోగ నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వై.రాజి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పి. రాజు, నగేష్, వంశీ, రాజమౌళి పాల్గొన్నారు.

పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో



నవతెలంగాణ-సిద్దిపేట

పీ ఆర్ టీ యు తెలంగాణ క్యాలెండరును శుక్రవారం సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లేంకి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారని పిఆర్‌టియు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై పీఆర్‌టియు తెలంగాణ ఎప్పుడు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నూగురి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం

• పీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీది రైతు సంక్షేమ ప్రభుత్వమని పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద రంగనాయక సాగర్ లోకి నీరు విడుదల చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖల ఫ్లెక్సీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాసంగిలో రైతులు ఇబ్బంది పడవద్దని ఆలోచనతో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రంగనాయక సాగర్‌లో కి నీరు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చారనీ తెలిపారు. కాలువలు ద్వారా నీరు అందుతుండడంతో రైతులు ముఖాల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. కానీ ప్రతిపక్ష నాయకులు మాత్రం తాము చేయడం వల్లే రంగనాయక సాగర్ లోకి నీరు వచ్చిందని చెప్పుకోవడం బాధాకరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టుకుందామన్నారు. రైతులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆశ్రయించాలన్నారు. రైతులు, ప్రజలు బీఆర్ఎస్ మాటలను విని మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్క సతీష్ గౌడ్, లక్ష్మీ మధు , షాబుద్దీన్, కోలన్ నరేష్, రఘుపతి, సుధీర్, ఎల్లవ్వ, రజిని, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అర్హత పరీక్షలో మండల యువకుడి ప్రతిభ



నవతెలంగాణ- దౌల్తాబాద్

జాతీయస్థాయిలో ప్రతియేట యూజీసీ-ఎంటిఎ నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్‌లో సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మధిర శౌరిపూర్ మారు మూల గ్రామానికి చెందిన యువకుడు చెన్న రాజు అర్హత సాధించాడు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన రాజు ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటూ పూర్తిగా ప్రభుత్వ ప్రాథమిక విద్య నుంచి మొదలుకొని కాకతీయ యూనివర్సిటీలో ఎమ్ ఏ తెలుగు అభ్యసించాడు. కాగా చెన్న రాజు జర్నలిస్టుగా తనకంటూ ప్రత్యేకమైన కథనాలు రాసి ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి కొన్ని సందర్భాల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని కదిలించే విధంగా వార్తలు రాసి బాధితుల కుటుంబలకు సాయం అందే విధంగా చూసాడు. "కవి"గా జర్నలిస్టుగా ఒకపక్క కుటుంబాన్ని పోషిస్తూ ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. దేశములో వివిధ యూనివర్సిటీలకు చెందిన పీజీ స్థాయి విద్యార్థులు పోటీ పడే ఈ అర్హత పరీక్షలో అర్హత సాధించడం ద్వారా పీహెచ్డీ అడ్మిషన్ పొందడం, డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి అర్హులవుతారు. కాగా మండలానికి చెందిన యువకుడు జాతీయ స్థాయి అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో మండల ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు చెన్న రాజుకి మిత్ర బృందం అభినందనలు తెలిపారు.

బీజేపీ నూతన జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

నూతన బీజేపీ అధ్యక్షులుగా నియమితులైన గంగాడి మోహన్ రెడ్డిని సిద్దిపేటలోని వారి నివాసంలో గజ్వేల్ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూడిక్యాల రాములు, దేవులపల్లి మనోహర్ యాదవ్, నత్తి శివకుమార్ తెలిపారు.

పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని తిమ్మాపూర్, బస్వాపూర్, వట్టిపల్లి గ్రామాలలో యాసంగిలో వేసిన మిర్చి, బీన్సు, వరి, మొక్కజొన్న, శనగ పంటలను శుక్రవారం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ శ్రీదేవి , డాక్టర్ జె విజయ్, డాక్టర్ కె రమాదేవి, శ్రీమతి డాక్టర్ ఏ సరితలు సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చిలో తామర పురుగును నివారించడానికి పిప్రో నిల్-2 ఎంఎల్/ లీటర్ లేదా డిఫెంతీయురాన్ 1.25 గ్రామ్స్ /లీటర్ నీటికి అలాగే ఎర్ర నల్లి నివారణకు స్పైరోమెసిఫెన్ -1 ఎంఎల్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. బీన్స్ ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బన్డిజం ప్లస్ మ్యాంకోజెబ్ పొడిని- 2.5 గ్రామ్స్ /లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మొక్క జొన్న గడ్డి నివారణకు టెంబోట్రాయన్‌ను 0.6 ఎంఎల్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. శనగ శనగపచ్చ పురుగు నివారణకు ఫ్లూబెండమైడ్‌ను 0.3 గ్రామ్స్ /లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. వరి నాట్లు వేసేటప్పుడు దుక్కిలో 14-35-14 అనే ఎరువును ఎకరానికి ఒక బస్తా వేసుకోవాలన్నారు. నాటిన 20 రోజులకు ఒకసారి కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలను ఎకరానికి 7-8 కేజీ లను చల్లు కోవాలని, అలాగే అంకురం ఏర్పడే దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50% డబ్ల్యూ పి పొడిమందును 2 గ్రామ్స్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవడం వల్ల మోగి పురుగు/తెల్ల కాంకి రాకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కిరణ్, కృష్ణ మూర్తి, రైతులు నరేష్, సత్యం, రాజిరెడ్డి, సత్తయ్య, కిష్టయ్య, కనకయ్యలు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కొండపాక

బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మర్పడగ గ్రామంలో మహిళా గ్రూపు సభ్యులకు అందించిన రుణాలు ఏ విధంగా సద్వినియోగం అవుతున్నాయి అనే విషయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి సభ్యురాలు ఏదో ఒక ఆదాయ అభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వం అందిస్తున్న రుణాలను వాడుకోవాలని తెలిపారు. తీసుకున్న రుణాలు వంద శాతం తిరిగి చెల్లించాలన్నారు. ప్రస్తుతం నడుస్తున్న సెర్ప్ కార్యక్రమంలో భాగంగా లోకోస్ అప్ ఎంట్రీ, బ్యాంకు లింకేజీ రుణాలపై ఏపీఎం, సీసీలు, సిబ్బందితో సమీక్ష చేశారు. అనంతరం గ్రామంలో న్యూ ఎంటర్ ప్రైజెస్, పిఎం ఎఫ్ఎంఈ పథకాల ద్వారా మహిళలు చేపట్టిన వివిధ యూనిట్‌లను సందర్శించారు. కారంపొడి ప్యాకెట్స్ తయారీ, పసుపు, అల్లం, వెల్లుల్లి తయారీ యూనిట్లను, పేపర్ ప్లేట్ల తయారీ యూనిట్ లను పరిశీలించారు. జిల్లా అడిషనల్ పిడి రవీందర్, డిపిఎం విద్యాసాగర్, ఏపీఎం శ్రీనివాస్ సి బి ఓ ఆడిటర్, సీసీలు విఓఏలు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన షేర్వా నెట్వర్క్ ఏర్పాటు



నవతెలంగాణ-గజ్వేల్

డా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో నెట్వర్క్‌ని బలోపేతం చేయాలని షేర్వో నెట్వర్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నికృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్వేరోస్ అనుబంధ సంఘాలు అన్నింటిని ఒకే సంఘంగా "స్వేరో నెట్వర్క గా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ గ్రామాన బలోపేతం చేయడానికి గ్రామస్థాయి క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 20, 21 తేదీలలో జరుగుతున్న ఈ క్యాంప్‌కి జిల్లా నాయకులు, జిల్లాలోని సీనియర్ స్వేరో నాయకులు, గ్రామ మండల స్థాయిలోని ఉత్సాహవంతులైన ప్రతి ఒక్కరూ హాజరవ్వాలని స్వేరోస్ నెట్వర్క్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్ని కృష్ణ అన్నారు. స్వేరోస్ వాళ్లకు అవసరమైన వస్తువులు వారే తీసుకొని బూట్ క్యాంప్‌కి సిద్దిపేట జిల్లా నుంచి ఎక్కువ మంది స్వేరో నాయకులను తీసుకురావాలని జిల్లా కమిటీ డివిజన్ కమిటీ మండల గ్రామ కమిటీలను కోరారు. ఈ క్యాంప్ చాలా ముఖ్యమైనది కాబట్టి విధిగా 20 వ తేదీ ఉదయం 9 గం ల వరకు చేరుకోవాలని పటాన్చెరుకు చేరుకోవాలన్నారు.

మళ్లీ తెరపైకి రీజినల్ రింగ్ రోడ్డు

- భూములు కోల్పోతామని రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన 45 రోజుల్లో రీజనల్ రింగ్ రోడ్ మళ్ళీ తెరపైకి తెచ్చింది. దీంతో రైతుల్లో భూములు కోల్పోతామని భయం పట్టుకుంది. రీజనల్ రింగ్ రోడ్ భూములకు ఇప్పటికే సర్వే పూర్తి చేయడం చేయడంతో భూ యజమానులలో కలవరం మళ్లీ ప్రారంభమైంది. గత ప్రభుత్వమే పేదల భూములను లాక్కున్నారనే విమర్శలు ఎదుర్కొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణి వివరిస్తూ రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు కోసం సర్వే చివరి దశకు వచ్చింది. కొన్ని రోజులుగా రీజనల్ రింగ్ రోడ్డు విషయమై స్పందన లేని ప్రభుత్వం తిరిగి 45 రోజుల తర్వాత రీజినల్ రింగ్ రోడ్ పై ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకోవడంతో రైతుల వక్కింత భయం ప్రారంభమైంది. ముఖ్యంగా నష్టపరిహారం విషయంలో రైతులు దిగులు చెందుతున్నారు. గత ప్రభుత్వం ఎక్కడ భూసేకరణ చేసిన 2013 చట్టం ప్రకారం ముందుకు వెళ్లలేదని విమర్శలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం కూడా చట్టాన్ని లోబడి భూములు సేకరించాలని రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరం చెల్లించి సహకరించాలని రైతుల కోరుతున్నారు. కొంత రియల్ వ్యాపారం రూపొందుకునే అవకాశం ఉంటుంది. రీజనల్ రింగ్ రోడ్ విషయంలో ఉత్తరభాగం భూసేకరణను పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణకు చేయడం పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంటుందని ఏ స్థాయిలో నిధులు ఖర్చు అయినా భరిస్తూ భూసేకరం చేయాలని అధికారులను కోరారు. భూసేకరణలో రాష్ట్ర ప్రభుత్వం వాటాను పూర్తిస్థాయిలో అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఒక్కసారిగా రీజనల్ రింగ్‌రోడ్డుపై కదలిక వచ్చింది. ఉమ్మడి మెదక్, ఇమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో ఉత్తర భాగం నిర్మాణం జరుగుతుండగా సంగారెడ్డి మెదక్, సిద్దిపేట, యాదాద్రి



భువనగిరి, నల్లగొండ జిల్లాలో సరిహద్దులో పరిధిలో దాదాపుగా 158.64 కిలోమీటర్ల మేర ఈ రీజనల్ రింగ్ రోడ్డు కోసం భూములు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. బాగా జిల్లాలో పరిధిలో 20 మండలాల్లో 111 గ్రామాల మీదుగా ఈ రీజనల్ రింగ్ రోడ్డ నిర్మాణానికి భూ పరిహారం. రూ 5.200 కోట్లు రోడ్డు నిర్మాణానికి రూ.8800 కోట్లు అవసరం ఉంటున్నాయని అధికారులు అంచనా వేశారు. . సిద్దిపేట జిల్లా పరిధిలో గజ్వేల్ డివిజన్లోని ఈ రోడ్డు నిర్మాణం చేపడతారు. గజ్వేల్ రెవెన్యూ డివిజన్లో రాయపోల్ వర్గల్, గజ్వేల్, మర్కుకు, జగదేవ్ పూర్ మండలాల మేర సీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. 31.743 కిలోమీటర్ల మేర రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. 980 చేయాల్సి ఉంటుంది. సిద్దిపేట జిల్లాలో ఇప్పటికే భూసేకరణ చేసి హద్దులను



ఎక్కడికక్కడ ఏర్పాటు చేశారు.

ఆశల పల్లకిలో రియల్ వ్యాపారులు

సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 9 80 ఎకరాల్లో భూసేకరం చేస్తున్న నేపథ్యంలో ఇక్కడ రియాల్టీలు భూములు కొనుగోలుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కొందరు కొనుగోలు చేసి సిద్ధం పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 45 రోజులు గడుస్తున్న రీజనల్ రింగ్ రోడ్‌పై చలి చప్పుడు లేదని అనుకుంటున్నా సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం రోడ్డుపై ప్రకటన చేయడంతో రియల్ ఆశలు ఆకాశాన ఎత్తున వెళుతున్నాయి. సిద్దిపేట జిల్లాలో రీజినల్ రింగ్ రోడ్డు పూర్తి అయితే కొంత ప్రయోజనం ఉంటుందని భావిస్తున్న తరుణంలో గతంలోనే రీజినల్ రింగ్ రోడ్డు మ్యాప్ ను మార్చాలని అనేకమంది రైతులు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోయింది. అప్పటికే రియల్ చాలా చోట్ల భూములు కొనుగోలు చేసి సిద్ధం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు ముందు రోడ్ మ్యాప్ ప్రకారమే హద్దులు పూర్తి చేయడంతో రియాల్టర్ ఊపిరి పీల్చుకున్నారు.

జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జాతీయ బాలిక దినోత్సవం 24.01.2024 పురస్కరించుకుని, భేటీ బచావో - భేటీ పడవో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు వికలాంగులు వయోవృద్ధులు అధికారి కే రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 19, 2024 నుంచి జనవరి 24వరకు ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పుట్టిన ఆడపిల్ల పేరు మీదుగా మొక్క నాటడం, గ్రామ స్థాయిలో మహిళా గ్రామ సభలు అలాగే పలు ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలను ప్రోత్సహిస్తు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. సైన్స్ ఫెయిర్, వ్యాసరచన, ఉపన్యాస, చిత్ర లేఖన పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రతిభ కనబరిచిన బాలికలకు జనవరి 24 న బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు.

యువతకు ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ -గజ్వేల్



సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరిశ్రమలు తీసుకొచ్చి యువత ఉపాధి అవకాశాలు కల్పిస్తారని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రాంతంలో పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తారన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టులలో గ్రామాలు, భూములు కోల్పోయిన యువతకు ఉపాధి చూపిస్తారన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యలు నిర్వీర్యం చేసేందుకు కృషి చేస్తారన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. భవిష్యత్ కాలంలో అనేక రంగాలకు సంబంధించి సాంకేతిక విధానాలు అమలు చేస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం అనేక పరిశ్రమలు తరలి వస్తాయని తెలిపారు.

స్కూల్ మేనజ్మెంట్ కమిటీ ఎన్నికకు ప్రభుత్వం ఉత్తర్వులు

డీఈఓ శ్రీనివాసరెడ్డి

నవతెలంగా - సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవి, టిఎస్ఎంఎస్, టిఎస్ఆర్ఎస్, ఆల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలలల్లో (అన్ ఎయిడెడ్ పాఠశాలలు మినహాయించి) స్కూల్ మేనజ్మెంట్ కమిటీ ఎన్నికకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందనీ డి ఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న ప్రకటన జారీ, 29న ఎన్నికల నిర్వహణ జరగనుందనీ, ఈ ఎన్నికలలో 1-8వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీ చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. 20న స్కూల్ మేనజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికల ఓటరు జాబితాపై ప్రకటన జారీ చేస్తారన్నారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ నోటీసు బోర్డులో తల్లిదండ్రుల ఓటరు జాబితా వేయడం జరుగుతుందన్నారు. 22, 23న తల్లిదండ్రుల ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, 24న తుది జాబితాను తయారు చేసి నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 29న స్కూల్ మేనజ్మెంట్ కమిటీ కొత్త చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక, ఫలితాల తుది జాబిత ప్రకటన, కొత్త చైర్మన్, వైస్ చైర్మన్ లతో సమావేశం అదే రోజు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

సహాయ ఉపకారణాలకై దివ్యాంగుల ఎంపిక

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

సహాయ ఉపకారణాల కై దివ్యాంగుల ఎంపిక నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ తెలిపారు. ఈ నెల 18వ తేదిన శారీరక దివ్యాంగులకు సహాయ ఉపకరణాల మోటరీ జెడ్ త్రీ వీలర్, అంధులకు లాప్ టాప్‌లు, భధిరులకు (మూగ చెవిటి) 4జి స్మార్ట్ ఫోన్ల ఎంపిక కొరకై దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల పరిశీలనను జిల్లా స్క్రీనింగ్ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గరిమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అధ్యక్షతన డిఆర్డిఓ, డి.ఎంహెచ్ఓ, జిల్లా రవాణా శాఖాధికారి, జిల్లా సంక్షేమ అధికారి సభ్యులు పరిశీలించారు. అదే విధంగా ఫిజికల్‌గా పరిశీలించి వారిలో మోటరైజ్డ్ త్రీ వీలర్ వెహికిల్‌లకు 11 మందిని, లాప్ టాప్ లకు 3 గురుని, ఫోర్ జి స్మార్ట్ ఫోన్ లకు 4 మందిని ఎంపిక చేశారు. ఎంపిక చేసిన జాబితాను రాష్ట్ర





వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాద్ వారికి పంపించ బడుతుందని అక్కడి నుంచి పై తెలిపిన ఉపకరణాలు సరఫరా చేయబడిన తరువాత, ఎంపిక చేయబడిన దివ్యంగులకు పంపిణీ జరుగుతోందని వారు తెలిపారు.

కాండం తొలుచు పురుగు నివారణకు సస్యరక్షణ

నవతెలంగాణ-బెజ్జంకి

యాసంగిలో వరి పైరును ఆశిస్తున్న కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ సంతోష్ శుక్రవారం సూచించారు. క్లోరాంట్రానిల్ ప్రోల్(0.4జీ)4కి లేదా కార్టప్ హైడ్రా క్లోరైడ్(4జీ)8 కి లేదా క్లోరాంట్రానిల్ ప్రోల్ 8.8శాతం, థయోమిథాక్సమ్ 17.5 యస్.సీ 2.4 కి. వీటిలో ఎదైనా ఒక దానిని మోతాదులో తీసుకుని ఎకరానికి పిచికారీ చేయాలని ఏఓ రైతులకు సూచించారు.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి చెందిన ఎర్రయ్యగారి మవురవ్వ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం విషయం తెలుసుకున్న స్థానిక శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. అందజేసిన వారిలో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుభిరే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగే సతీష్, సహాయక కార్యదర్శి గుభిరే చంద్రం, ఉపాధ్యక్షుడు అంతటి రాకేష్, దొంతరవేణీ మహేశ్, గుభిరే హరి ప్రకాశ్ పాల్గొన్నారు.

వెల్కటూరు పాఠశాలలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మండలంలోని వెల్కటూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, నవీన్, సరిళ, మమత, ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంలో రికార్డులు స్వాధీనం



నవతెలంగాణసిద్దిపేటరూరల్

ఆదర్శ గ్రామంలో రికార్డులు స్వాధీనం చేసుకున్న ఘటన నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నామని మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీలో అవినీతి, అక్రమాలు జరిగాయని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ప్రతినిధులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పంచాయతీ అధికారి ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నామన్నారు. దీనిపై విచారణ పూర్తి చేసి త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ విచారణకు గ్రామ సర్పంచ్ దేవయ్య పంచాయతీ కార్యదర్శి అర్షద్, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి అయోధ్య రామ అక్షింతలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఇంటింటి అయోధ్య రామ అక్షింతలు పంపిణీ చేశామని మోక్ష శేషాద్రి సాయిబాబా దేవాలయ నిర్వాహకులు నంబూరి శ్రీనివాసరావు, రామ్మోహన్ రావు, లక్ష్మణ చారి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ లక్ష్మీ ప్రసన్న నగర్‌లో ఇంటింటి అక్షింతలు పంపిణీ చేశామన్నారు. మోక్ష శేషాద్రి ఆలయంలో పలువురు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అయోధ్య రామ అక్షంతలను పాత్రికేయుడు లక్ష్మణ్ ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లారు. ఈనెల 22న జరిగే అయోధ్య రాముని దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ సర్పంచ్ ఉప్పల పద్మ, మెట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

రథయాత్రకు స్వాగతం పలికిన రామకోటి సంస్థ




నవతెలంగాణ-గజ్వేల్

అయోధ్య రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠలో భాగంగా భద్రాచలం దేవస్థానం ముత్యాల తలంబ్రాలను అయోధ్య రామునికి చేరవేసే రథయాత్ర శుక్రవారం గజ్వేల్‌లోని శేషసాయి మోక్ష మందిరానికి వచ్చిన సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ రథానికి స్వాగతం పలికారు. రథయాత్రకు శ్రీకారం చుట్టిన వారిలో నంబూరి శ్రీనివాస్, నంబూరి రామలింగేశ్వర రావు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు సనాతన ధర్మాన్ని వ్యాప్తి చేయడం సంతోషకరమన్నారు. భద్రాచల రాముని ముత్యల తలంబ్రాలు అయోధ్యకు అందజేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం రామభక్తికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో శేషసాయి మందిరం అధ్యక్షులు యెల్లు రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ఉప్పల పద్మమెట్టయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- పదవీకాలం పెంచాలి
- అప్పులు తెచ్చి అభివృద్ధి చేశాం
- సిద్దిపేట అర్బన్, రూరల్ సర్పంచుల ఆవేదన
- కలెక్టర్ ప్రశాంత్ పాటిల్ కు వినతిపత్రం



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్/సిద్దిపేట అర్బన్

పదవి కాలం పెంచి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని సిద్దిపేట రూరల్, అర్బన్ మండల సర్పంచులు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి ఖర్చుపెట్టి ఐదేళ్లు పూర్తయినా నిధులు మాత్రం మంజూరు కావడం లేదన్నారు . ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచ్‌లకు అనేక రకాల సమస్యలు ఎదురయ్యాయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు గెలిచిన 8 నెలలకు చెక్ పవర్ ఇచ్చారని అదేవిధంగా రెండు సంవత్సరాల కాలంలో కరోనాతో ఇబ్బంది పడ్డామన్నారు. ఇలా రెండు సంవత్సరాలు కాలంలో నష్టాలతో ఉన్నామన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక నిధులు ఎస్ఎఫ్‌సి రావలసిన నిధులు రెండు సంవత్సరాల నుంచి రావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన సిఎఫ్‌సి నిధులు కూడా సంవత్సరం దాటిన రావడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో అప్పులు తెచ్చి గ్రామ అభివృద్ధికి ఖర్చుపెట్టి అప్పుల్లో కూరుకుపోయామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 1994,1996 సంవత్సర కాలంలో సర్పంచ్లకు రెండు సంవత్సరాలు పర్సన్ ఇన్చార్జిగా పదవీ కాలం పెంచినారో అదేవిధంగా మేము నష్టపోయిన పదవీ కాలం, పెండింగ్ బిల్లులు మంజూరు అయ్యేవరకు రెండు సంవత్సరాలు పదవీకాలం పెంచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు పల్లె నరేష్ గౌడ్, కేదారి సదాశివరెడ్డి, వీణ దశరథం, లక్ష్మీ మల్లయ్య ఎల్లవ్వ, దేవయ్య, శ్రీనివాస్, రవి ,భాస్కర్ గౌడ్, నాగరాజు, అర్బన్ గ్రామాల సర్పంచ్‌లు రవీందర్ గౌడ్, ఎల్లుపల్లి సర్పంచ్ జయశ్రీ రమేష్ తడకపల్లి సర్పంచ్ మంగ భాస్కర్, పోన్నాల సర్పంచ్ రేణుక శ్రీనివాస్, మందపల్లి సర్పంచ్ రాజయ్య, పున్నూరు గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టులకు మీడియా అకాడమీ చైర్మన్ పదవి ఇవ్వాలి

- డిప్యూటీ సీఎంకు వినతిపత్రం

నవతెలంగాణ-రాయపోల్

దళిత జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పించాలని, గత ప్రభుత్వం దళిత జర్నలిస్టులను విస్మరించిందని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం దళిత జర్నలిస్టుల ఫోరం డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టులను



విస్మరించారని, మన ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఫిబ్రవరిలో దళిత జర్నలిస్టుల ఫోరం తరపున, దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆయా శాఖల చైర్మన్లు, ముఖ్య ప్రజాప్రతినిధులకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఆత్మీయ సన్మానం ఉంటుందని అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్టంలో ఉన్న దళిత జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సన్మాన కార్యక్రమ కరపత్రాన్ని కూడా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రాజు, జగత్ ప్రకాష్, రత్న కుమార్, రాష్ట్ర నాయకులు పెద్దిగారి స్వామి,వనపర్తి జిల్లా అధ్యక్షులు ధనుష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టి. యాదగిరి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, ఉపాధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సేన డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-దుబ్బాక



కేసీఆర్ సేన 2024 నూతన సంవత్సర డైరీలను హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ ఆస యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు అధికం బాలకిషన్ గౌడ్, బండి రాజు, నందాల శ్రీకాంత్, గోనెపల్లి సంజీవరెడ్డి, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, ర్యాకమ్ శ్రీరాములు, బట్టు ఎల్లం, పలువురున్నారు.

వల్లంపట్లకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని వల్లంప ట్లకు నిధులు కేటాయి ంచాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం అందించారు. వల్లంపట్ల గ్రామ సమస్యలు పరిష్కరిం చి రోడ్ల నిర్మాణానికి మరమ్మతులకు నిధులు కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, కో-ఆపరేటివ్ సొసైటీ ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్ ఆలేటి యాదగిరి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందిచగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 20 జనవరి 2024 | www.navatelangana.com

అయోధ్యలో ప్రారంభమైన అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అయోధ్యలో లంగర్ 3లో అయోధ్యకు వచ్చిన సాధువులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంస్థ అధ్యక్షులు ఉప్పల భూపతి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సుమారు 60 రోజులపాటు ఇక్కడనే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టిఫిన్, స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శ్రీ రామ జన్మభూమి ట్రస్ట్ వారి ఆహ్వానం మేరకు ఇక్కడ అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో భారత్ సంకల్పయాత్ర



నవతెలంగాణ-మర్కుక్

వికాసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా మండల పరిధిలోని నరసన్నపేటలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవనజ్యోతి, బీమా యోజన, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలపై వివరించి ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలను మెడికల్ సిబ్బంది ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సేవలను పథకాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, డాక్టర్ దీప, బ్యాంక్ సిబ్బంది వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు నాయకులు ఎల్లారెడ్డి, మైపాల్ రెడ్డి, గణేష్, నర్సారెడ్డి, మాచిరెడ్డి సువర్ణ, యాకమ్మ, సత్తమ్మ తదితరులున్నారు.

నరసన్న.. ఉపాధి దారి ఏదన్న

- వేజ్ నాన్ వెజ్ మార్కెట్ వద్ద దుకాణాలను పునరుద్ధరణ చేయండి
- మార్కెట్ పాలకవర్గం ప్రయత్నం చేసినా ఫలించని వైనం







నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఏ నిర్ణయం తీసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డికి పూర్తి అధికారం ఉన్నది. దీంతో రోడ్డున పడ్డ అనేక కుటుంబాలు నరసన్న ఉపాధి దారి చూపు అన్న పలకరింపుతో ఆయన వద్దకు వెళుతున్నారు. గజ్వేల్ పట్టణంలో వేజ్ నాన్ వెజ్ మార్కెట్ వద్ద చిరు వ్యాపారుల కోసం కాంప్లెక్స్ మడిగలు నిర్మించాలని చిరు వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. 1999లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టినప్పటికీ కొందరు నాయకులు అడ్డుపడి తొలగించారని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. అప్పటి మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకొని ముందుకు వెళ్లగా కొందరు నాయకులు అప్పట్లో అడ్డుకున్నారు. మార్కెట్ కాకముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండటంవల్ల కళాశాల యజమాన్యంతో పాటు కొందరు రాజకీయ పార్టీ నాయకులు అడ్డుకోవడం వల్ల మడిన నిర్మాణం బేస్మెంట్ లెవల్‌లోనే తొలగించారు. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పెద్దగా పట్టించుకోలేదు. అప్పట్లో జూనియర్ కళాశాల ముందు వందలాది మంది చిరు వ్యాపారులు జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకొని రెండు పూటలా తిని కుటుంబాలను పోషించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిరు వ్యాపారులను తొలగించి కళాశాల స్థలంలో మార్కెటును నిర్మించారు. దీంతో చిరు వ్యాపారులు జీవనోపాధి పూర్తిగా కోల్పోయి చెట్టుకోలు పుట్టకోలుగా మారారు. మెడల్ మార్కెట్ నిర్మించి అందులో 340 మంది కూరగాయలు, మాంసవిక్రయాలు ఏర్పాటు చేశారు. ఇది కొంతమందికే పరిమితం గాక మరో 300 మందిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మార్కెట్ పక్క గల్లీలో చాపల మార్కెట్ ఉండగా వారిని కూడా తొలగించి మార్కెట్లోకి తీసుకొచ్చారు. మోడల్ మార్కెట్ నిర్మించిన తర్వాత చిరు వ్యాపారుల కోసం చాపల మార్కెట్ గల్లీలో సుమారు 40 గదులను నిర్మించి చిరు వ్యాపారులకు ఇచ్చేందుకు గడిచిన మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రయత్నం చేసిన జిల్లా ఉన్నంత అధికారి అడ్డుకోవడంతో గదుల నిర్మాణం ఫైలకే పరిమితమైంది. దీంతో చిరు వ్యాపారులకు ఉపాధి లేక రోడ్డుపైనే క్రయవిక్రయాలు జరుపుతున్నారు. ఇంద్ర పార్క్ నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు కొందరు చిరు వ్యాపారులు ఉపాధి పొందుతున్నప్పటికీ ట్రాఫిక్ నిబంధనలు అడ్డు వస్తున్నాయి. దీంతో చిరు వ్యాపారులకు ప్రత్యేక మడిగలు నిర్మించినట్లయితే ఉపాధి పొందే అవకాశం ఉంది. దీనిపై గత పాలకులకు పూర్తిగా అవగాహన ఉంది. చాపల మార్కెట్ గల్లి నుంచి మోడల్ మార్కెట్ ప్రధాన గేటు బస్టాండ్ పక్కకు ఉన్నది. అక్కడ వరకు సుమారు సింగిల్‌గా ప్రధాన గేట్లు వదిలేస్తే 100 వరకు గదులు నిర్మించే అవకాశం ఉంటుందని స్థానికులు అంటున్నారు. వంద మడిగలు నిర్మించినట్లయితే అందరికి ఉపాధి దొరికే అవకాశం ఉంది. పట్టణంలో విపరీతంగా కాంప్లెక్స్ గదులు నిర్మించి భారీ అద్దెకు ఇస్తున్న క్రమంలో చిరు వ్యాపారులు ఆ స్థాయిలో అద్దె చెల్లించకపోతున్నారు. ప్రస్తుతం మజీద్ వద్ద ముస్లిం మైనార్టీలు కాంప్లెక్స్ నిర్మాణం చేసి చిరు వ్యాపారులకు అద్దెకు ఇచ్చారు. అదే స్థాయిలో మోడల్ మార్కెట్ చుట్టూ ఒక వరుసలో గదులు నిర్మించితే అందరికీ ఉపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటారు. సంబంధిత శాఖ అధికారులతో చర్చించి గదిలో నిర్మాణ విషయంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టిపెడితే సమస్య పరిష్కారం అవుతుందని చిరు వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయం ఇప్పటికే చిరు వ్యాపారులు నర్సారెడ్డి దృష్టికి తీసుకుపోయినట్టు తెలుస్తుంది. మార్కెట్ శాఖ అధికారులతో చర్చించారని సమాచారం. దీనికి తోడు మాడల్ మార్కెట్ కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం మాడల్ మార్కెట్ నష్టాల్లో కొనసాగుతుందని తెలుస్తుంది. గత ప్రభుత్వం మాడల్ మార్కెట్ను 22 కోట్ల 85 లక్షలతో ఆరున్నర ఎకరాల్లో ఈ మార్కెట్ నిర్మాణం జరిగింది. ఇందులో 16 దుకాణ సముదాయాలు ఒక సూపర్ మార్కెట్, 246 స్టాల్స్ ఏర్పాటు చేశారు. 52 మాంస విక్రయాలు, 45 పూలు పండ్ల విక్రయాలు జరుగుతున్నాయి. గాజులు ,పూసలు, చెప్పులు, చిరు బట్టల వ్యాపారులు, చిన్న చిన్న వ్యాపారులందరూ రోడ్డున పడ్డారు. తోపుడు బండ్లపై కొందరు వ్యాపారం చేసుకుంటున్న మరికొందరు రోడ్డుపైనే ఇరుపక్కల పెట్టుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పిస్తుందని ఆశిస్తున్నారు.

అన్న దానానికి ఐదు వేల విరాళం



నవతెలంగాణ-నంగునూరు

అన్న దానానికి ఐదు వేల విరాళాన్ని నంగునూరు హెూటల్ యూనియన్ సభ్యులు శుక్రవారం నిర్వాహకులకు అందజేశారు. ఈ నెల 22న శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంలో నంగునూరులో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఎం.డి. బషీర్, జంగిటి శ్రీనివాస్, బంగారం కిరణ్ గౌడ్, బూరుగు కృష్ణ, శనివారం నరసింహులు, కోల సతీష్ గౌడ్, నిర్వాహకులు వెంకట్ రెడ్డి, రజనీకర్ రెడ్డి సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

జెండా వద్ద అంబేడ్కర్ ప్రతిమను పెట్టాలి

డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ -గజ్వేల్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ దగ్గర అంబేడ్కర్ ప్రతిమను తప్పనిసరిగా పెట్టే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని బ్యాగరి వేణు అన్నారు. శుక్రవారం అయిన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ ప్రపంచ దేశాలన్నింటిలో గొప్ప రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన మహానుభావుడన్నారు. ఆయన ఫోటోలు పెట్టకుండా జెండావిష్కరణ చేయటం సమంజసం కాదన్నారు. ప్రతి జెండా వద్ద అంబేడ్కర్ ప్రతిమను పెట్టి భావి తరాలకు అంబేడ్కర్ గురించి తెలిసేవిధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ......

ఈనెల 22న పూజా వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీరామ జన్మస్థలం అయోధ్యలో ఈ నెల 22న సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని సుభాష్ రోడ్‌లో 39వ వార్డు కౌన్సిలర్ దీప్తి నాగరాజు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ, పారాయణం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మీ నాదం, మహేష్, శ్రీనివాస్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామి కూలీల పని హక్కులను కాపాడండి

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ- గజ్వేల్

ఉపాధి హామి కూలీల పని హక్కులను కాపాడాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శుక్రవారం ప్రజా భవన్ లో జరిగిన సిఎం ప్రజావాణిలో ఉపాధి హామి పథకం పై ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించామన్నారు. అనంతరం గజ్వేల్ విలేకరులతో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించడం, నేషనల్ మోబైల్ మానిటరింగ్ సిస్టం, అధార్ బెస్ డ్ వేతనాల చెల్లింపు పద్దతులను చెపట్టి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని ఉల్లంఘిస్తు పని హక్కులను కాలరాస్తుందన్నారు. గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉపాధి హామి చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘించిందని ఆరోపించారు. ఉపాధి హామి చట్టం ప్రకారం సంవత్సరంలో కుటుంబానికి వంద రోజుల పని కల్పించి, కనీస వేతనంతో పాటు,ఆడ మగ సమాన వేతనం చెల్లించాలాని చట్టం ఆదేశిస్తుందన్నారు. గ్రామీణ ప్రజల వలసలను అపాలనె ప్రధాన ఉద్దేశంతో గత యుపిఎ ప్రభుత్వం 2005 నుంచి ఉపాధి హామి చట్టాన్ని అమలులో కి తీసుకవచ్చిందన్నారు. తద్వారా ఆకలి చావులు, వలసలను తాత్కాలికం గా అపగలిగిందన్నారు. ఉన్న ఊర్లనే పని దొరికింది. ఇందిరమ్మ దళితులు, అదివాసిలకు,పేదలకు పంపిణీ చేసిన లక్షల ఎకరాల భూముల అభివృద్ధి జరిగిందన్నారు. తద్వార కూలీలకు తమ బతుకు దెరువుపె సైతం ఒక నమ్మకం, భరొసా కలిగిందన్నారు. ఇది జిర్ణించుకోలెని బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఉపాధి హామి పథకం అమలులో తీవ్రమైన నిర్లక్ష్యానికి పాల్పడి కూలీల నమ్మకాన్ని పొగొట్టాయన్నారు. చేసిన పనికి 15 రోజులలో వెతనాలు చెల్లించాలని చట్టం ఆదేశిస్తున్న 75 రోజులకు పైగా వేతనాలు ఆలస్యం అవుతుండటంతో కూలీలు పథకం పట్ల విముఖత చూపించాచాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్క్యులర్ నెం.1456/ఇజిఎస్/పిఎం 2010, తేది 20-10-2010 ప్రకారం వికాలంగులకు 150 రోజుల పనిదినాలను కల్పించాలన్నారు. ఆలస్యం వేతనాలకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. చట్టం ప్రకారం పని వద్ద నీరు, నీడ, వైద్య సౌకర్యాలను హక్కుగా కల్పించాలని కోరారు. కూలీలకు గడ్డపార, పార, గంపలను పంపిణీ చేసి షార్పనింగ్ చార్జీలను చెల్లించాలని డిమాండ్ చేశారు. జిఒ నెంబర్ 80, 211ల ప్రకారం పథకం జవాబు దారితనం, పారదర్శకంగా అమలుకు హక్కుల కోణంలో కూలీల పక్షాన పని చెసే ప్రజా, దళిత, గిరిజన సంఘాలకు, సంస్థలకు గతంలో లాగా పథకం అమలులో భాగస్వామ్యం కల్పించెందు కు టస్కాను పునరుద్దరి ంచాలన్నారు. ప్రతి నెల మంత్రి, ఉన్నతాది కారుల సమక్షంలో రాష్ట్రంలో, జిల్లాలో జిల్లా కలెక్టరు, డి ఆర్ డి ఎ అధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కూలీ వ్యతిరేక విధానాల పై రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలన్నారు. సామాజిక తనిఖిని సమర్థవ ంతంగా చేపట్టాలన్నారు. రాజస్థాన్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చెసిన పట్టణ ఉపాధి హామి పథకాన్ని ప్రవేశపెట్టి గృహ, భవన నిర్మాణ, తదితర అసంఘటిత కార్మికు లకు పని కల్పించాలని తెలిపారు. కూలీలకు 5 లక్షల ప్రమాద భీమాను అమలు చేయాలన్నారు. ప్రతి కూలీకి పది లక్షల రాజీవ్ వైద్య భీమా కార్డులను పంపిణీ చేయాలన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చిగురుపల్లి యాదయ్య (60) శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, నర్సింలు, క్రాంతి, మల్లేష్, కిషన్, నాగరాజు, స్వామి, మహేష్ తదితరులున్నారు.

ములుగులో బీఆర్ఎస్‌కి షాక్

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ రెడ్డి రెడ్డి రమేష్ రెడ్డి.



నవతెలంగాణ-ములుగు

ములుగులో బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ములుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెడ్డి రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందరిని సమానంగా చూస్తుందని బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదన్నారు. ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేని పరిస్థితిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నామరూపాలు లేకుండా చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తమ్మల శ్రీనివాస్, నర్సంపల్లి శ్రీధర్ రెడ్డి, నర్సారెడ్డి , బూరం గణేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభం

- త్వరలో మరి కొంతమంది నాయకుల చేరికకు మూహుర్తంపై చర్చ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీలో చేరినప్పటికీ అక్కడ సముచిత స్థానం దొరికే అవకాశం లేదని కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో భవిష్యత్తులో పదవులపై ఆశలు పెట్టుకున్న పలువురు మాజీ కౌన్సిల్ సభ్యులు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు, మండల, గ్రామస్థాయి నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. గజ్వేల్ నియోజకవర్గం ముఖ్య నేత అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గురువారం పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం జరుగుతున్న నేపథ్యంలోనే భారత రాష్ట్ర సమితి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సయ్యద్ మతిన్ తన అనుచరులతో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతోపాటు మైనార్టీ నాయకులు భారీ సంఖ్యలో చేరిపోయారు. ఇకపోతే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మాజీ కౌన్సిల్ సభ్యులు చాలామంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దమవుతున్నారు. మరి కొంతమంది బీజేపీ ముఖ్య నాయకులు సైతం కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు తెలుస్తుంది. సంక్రాంతి పండుగ దాటడంతో కొందరు కాంగ్రెస్ పార్టీ గూటికి చేరాలని ప్రయత్నాలు ప్రారంభించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు, మాజీ చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరటానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో చర్చించినట్లు స్పష్టమవుతుంది. కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకులను పార్టీలో చేర్చుకుంటున్నారు. ప్రస్తుతం పార్టీలో ఉన్న ముఖ్య నేతలతో చర్చించిన తర్వాతనే ఈ చేరికలు ఉండవచ్చంటున్నారు. ఎంపీపీ, జెడ్పిటీసి, తూప్రాన్, గజ్వేల్ మున్సిపల్ స్థానాల కోసం చాలామంది ముఖ్యనాయకులు పోటీ పడుతున్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత గజ్వేల్ నియోజకవర్గ రాజకీయ ముఖ్య చిత్రం పూర్తి స్థాయిలో మారుతుందని స్థానిక రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నవోదయ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



నవ తెలంగాణ-దుబ్బాక

శనివారం జరిగే నవోదయ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ తెలిపారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 192 మంది, మిరుదొడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 195 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందే (ఉదయం 10:15 నిమిషాల వరకు) విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.ఎంఈఓ వెంట సిఆర్‌పిలు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలకు బ్యాంకు ఖాతాలు అవసరం



నవతెలంగాణ-తొగుట : కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందేందుకు బ్యాంకు ఖాతా ఎంతో ఉపయోగపడుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. శుక్రవారం మండలంలోని చందాపూర్, లింగంపేట గ్రామంలో వికాసత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతా తీసు కోవడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయన్నారు. ఖాతాను ఎలా వాడాలని అవగాహన కల్పించారు. కుటుంబ బడ్జెట్, వ్యక్తి బడ్జెట్, బ్యాంక్ ఖాతా రకాలు, ఇ-కేవైసీ, నామినీ ప్రాముఖ్యత వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.భీమా రకాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధా నమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన,ఉజ్వల, ఆయుష్మాన భారత్, విష్వకర్మా యొజన గురించి తెలిపారు. భీమా రకాలు, రుణాలు, రైతులు పంట రుణాలు, ముద్రా రుణాలు, వ్యక్తిగత రుణాలు, విద్యా రుణాలు, డిజిటల్ లావాదేవీల వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఈ కార్య క్రమంలో వికసిత్ భారత్ మండల కోఆర్డినేటర్, చందాపూర్ సర్పంచ్ బొడ్డు నరసింహులు యాదవ్, ఎంపీఓ చందన, లింగంపేట సర్పంచ్ మంగ రేణుక నర్సింలు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ భరత్ కుమార్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ఫణి, నరేష్ కుమార్, వైద్య అధి కారి డాక్టర్ రాదకిషన్, ఆయుష్ డాక్టర్ సుభాషిని, హెల్త్ సూపర్వైజర్ శ్యామల, ఎంఎల్ హెచ్పి పుల్లే అఖిల, ఏఎన్ఎం రజిని, అనురాధ, సంతోష, పశు వైద్య అధికారి డాక్టర్ నీహారిక, ఫిషరీస్ డిపార్ట్మెంట్ వంశీ,బిపిఎం నర్సింలు, కనకరాజు, ఏఈఓలు నవీన్, రాజేష్, పంచాయితీ కార్యదర్శులు మహే శ్వరి, స్వప్న, ఉపసర్పచ్ లు రామచంద్రం, సుద ర్శన్, వార్డు సభ్యులు ఉన్నారు.

జిల్లా నూతన అధ్యక్షున్ని కలిసిన బీజేపీ నేతలు



నవతెలంగాణ-గజ్వేల్ : భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన మోహన్ రెడ్డిని ఆయన నివాసంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ నాయకులు ప్రతి ఒక్కరూ రానున్న రోజుల్లో గజ్వేల్‌లో పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండారు మహేష్, అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్ మండల అధ్యక్షులు పంజల అశోక్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు మర్కంటి ఎగొండ, యువమోర్చ మండల అధ్యక్షులు నవీన్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద సాయి గౌడ్, నాయకులు లింగం మధు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



నవ తెలంగాణ-సిద్దిపేట : స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్‌ల జయంతి వారోత్సవాలలో భాగంగా నగర స్థాయి క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ట్రస్మ జిల్లా అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద, సుభాష్ చంద్రబోస్‌ల లాంటి గొప్ప మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఎబీవీపీ విద్యారంగ సమస్యల మీద ఉద్యమాలు చేయడమొక్కటే కాకుండా, విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించి క్రీడా రంగంలో విద్యార్థులు రాణించడానికి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యులు వివేక్, ఎబీవీపీ జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పవన్, జిల్లా మహిళా కన్వీనర్ అరుంధతి, మారుతి, వివేక్, పర్శరం, నందు, సంజయ్, వనిత, స్వప్న కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఏకరూప దుస్తుల అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ క్రికెట్ క్రీడాకారులకు స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేశ్ కుమార్ శుక్రవారం ఏకరూప దుస్తులను అందజేశారు.నేడు మండల కేంద్రంలోని మిని స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనే ముత్తన్నపేట క్రీడాకారులకు సురేశ్ కుమార్ తన స్వంత ఖర్చులతో ఏకరూప దుస్తులను అందజేయడం హర్షనీయమని క్రీడాకారులు,గ్రామస్తులు అనందం వ్యక్తం చేశారు.